

2లో

మెటుపల్లిలో నకిలీ సర్టిఫికెట్ల ముఠా అరెస్ట్


తహసిల్దార్ సంతకం పోర్జరీ కంప్యూటర్,నకిలీ స్టాంపులు స్వాధీనం



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

సోమవారం 15, జూన్ 2026 16 పేజీలు



సర్కార్ ఆశయాలకు తూట్లు..

రైలు బోగీల్లో రేషన్ దందా

మహారాష్ట్రకు తరలిపోతున్న రేషన్ సన్నబియ్యం..
ఖాజీపేట- బలార్షా రాత్రి రైలుబండిలో..
లైట్రిన్ గదుల్లో సన్నబియ్యం తరలింపు..

2లో

జమ్మికుంటప్రజురాబాద్, ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు అప్పుసప్పులు చేసి నాడు ఎన్టి రామారావు ప్రవేశపెట్టిన రెండు రూపాయల కిలో బియ్యం మొదలుకుని 2023 సాధారణ ఎన్నికలు జరిగే వరకు ఆయా పాలక ప్రభుత్వాలు పేదలైన అర్హులందరికి రేషన్ షాపుల ద్వారా సంవత్సరాల తరబడి దొడ్డు బియ్యాన్ని ప్రజలకు సరఫరా చేస్తూ వచ్చారు. కరోనా మహమ్మరి సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ బియ్యాన్ని ఒక రూపాయి కిలో చొప్పున సరఫరా చేసిన అనంతరం కరోనా లాక్‌డౌన్ సమయంలో ప్రజలకు ఇచ్చే రేషన్ బియ్యం జూన్ వరకు ఉచితంగా సరఫరా చేసారు. ఒక్కసారిగా ఒక వ్యక్తి 18కిలోల చొప్పున బియ్యం రావడంతో పట్టణాలల్లో, పల్లెల్లో ఒక్కొక్క కుటుంబంలో ఒక్కసారిగా క్వింటాళ్ల కొద్ది బియ్యం నిల్వలు పెరిగిపోయాయి. దీంతో రేషన్ బియ్యం పక్కదారి పడుతుండడంతో ప్రభుత్వాల ఆశయాలకు తూట్లు పడుతున్నాయి.

అలనా.. పాలనా లేని ఉద్యాన శాఖ

2లో



వడిసిన వేసవి సెలవులు...

మోగిన బడిగంట 19 వరకు బడిబాట

ఇక బడిబాట పట్టనున్న విద్యార్థులు .. నేడు పాఠ్యపుస్తకాల పంపిణీ

6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా వర్క్ బుక్స్

2026 - 27 అకడమిక్ క్యాలెండర్ విడుదల

ప్రతి మూడో శనివారం నో బ్యాగ్ డే.. బ్రేక్ ఫాస్ట్ పథకం అమలు

1 నుంచి 9వ తరగతి విద్యార్థులకు రెమిడియల్ తరగతులు

2లో

అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండకడుతూ.. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్యన వారధిగా, సారధిగా కొనసాగుతూ
30 వసంతాలు జరుపుకుంటున్న ఈ శుభతరుణంలో జాతీయ తెలుగు దినపత్రిక వార్త పత్రికకు ఇవే మా హార్ధిక శుభాకాంక్షలు



ఆలనా.. పాలనా లేని ఉద్యాన శాఖ

అధిక ఆదాయం ఉన్నా... ఆదరణ కరువు
జిల్లాల పునర్వ్యవస్థీకరణలో నిర్వీర్యం చేశారు
నియామకాలు లేవు.. పర్యవేక్షణ లేదు
4 నుంచి 10 మండలాలకు ఒక అధికారి
ఉద్యాన రైతు ఉత్పత్తిదారుల సంఘాలు బలోపేతంపై దృష్టి లేదు
రైతు దిశ మారాలంటే ఉద్యానశాఖ పునర్వ్యవస్థీకరణ జరగాలి

చొప్పదండి,ప్రభాతవార్త: 5కోట్ల జనాభా ఉన్న మన తెలంగాణ రాష్ట్రంలో పండించే ఉద్యాన పంటలు, ముఖ్యంగా కూరగాయలు, రాష్ట్ర అవసరాలకు కూడా సరిపోవడం లేదు. ఫలితంగా ఇతర రాష్ట్రాల నుంచి పెద్దమొత్తంలో దిగుమతులు జరుగుతున్నాయి. రైతు నిజమైన ఆర్థిక శక్తిగా ఎదగాలంటే ఉద్యాన పంటల అభివృద్ధి అత్యంత కీలకం. అధిక ఆదాయం సాధించే అవకాశాలు ఈ రంగంలో ఉన్నప్పటికీ, రైతులను ఉద్యాన పంటల వైపు ప్రోత్సహించడానికి, వారికి నిరంతర సాంకేతిక శిక్షణ, పర్యవేక్షణ చేయడానికి అవసరమైన వ్యవస్థ రాష్ట్రంలో బలంగా లేకపోవడం ప్రధాన సమస్య. ఈ కారణంగానే చాలా మంది రైతులు ఉద్యాన రంగంలోకి ముందుకు రావడంలో వెనుకంజ వేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక రాష్ట్రంలో ఉద్యాన శాఖను పట్టించుకున్న నాధుడే లేడు, రాష్ట్ర విభజన హామీలలో భాగంగా కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన వర్సిటీ నెలకొల్పడం జరిగింది దీని పరిధిలో నాలుగు డిగ్రీ కాలేజీలు, మూడు డిప్లొమా కాలేజీలు ఉన్నాయి. అయినప్పటికీ ఆ నిపుణులైనా విద్యార్థుల జీవితాలు ఎటు పయనమవుతున్నాయో ఎవరికీ తెలియదు...జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరిగినప్పుడు కూడా ఉద్యాన శాఖను పూర్తిగా నిర్వీర్యం చేశారు ఒక్కటంటే ఒక్క పోస్టు పుట్టకపోగా, చాలా జిల్లాలలో కేడర్ స్ట్రెంత్ లేక ఇప్పటికీ పోస్టులే లేవు..ఇది అత్యంత విచారకరం..నిజాలు మాట్లాడుకుంటే ప్రస్తుతం రాష్ట్ర ఉద్యాన శాఖలో కేవలం 153 మంది ఉద్యాన అధికారులు మాత్రమే ఉన్నారు. అందులో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వారు సుమారు 90 మంది మాత్రమే. ఒక్కో అధికారికి కనీసం 4 నుండి 10 మండలాల పరిధిలో ఉద్యోగం చెయ్యాల్సిన పరిస్థితి. ఒక ముఖ్యమైన వ్యవసాయ ఆధారిత రాష్ట్రంలో ఇంత తక్కువ సంఖ్యలో ఉద్యాన అధికారులు ఉండటం ఆందోళనకరం. మన పక్క రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ రాష్ట్ర ఉద్యాన శాఖ చాలా బలహీన స్థితిలో ఉంది. ఈ పరిమిత సిబ్బందితో రాష్ట్రవ్యాప్తంగా భారీ మార్పులు తీసుకురావడం అసాధ్యం.అందుకే ఉద్యాన శాఖను సాంకేతిక నిపుణులైన ఉద్యాన విద్యార్థులు, యువ అధికారులతో బలోపేతం చేయాలి. తద్వారా సమర్థవంతంగా వీటిని అమలు చేయవచ్చు.



రైతులకు మార్కెట్ ఆధారిత పంటల ప్రణాళిక అమలు చేయాలి. పండ్ల తోటలు, పూల సాగు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాల క్లస్టర్లను ప్రాంతాల అవసరాల మేరకు అభివృద్ధి చేయాలి.పంటల ప్రణాళిక అమలు చేసే రైతులకు ‘రైతు భరోసా” తరహాలో ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలి. ఉద్యాన రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్ పి వో లు) బలోపేతం చేయాలి. ఎఫ్ పి వో ల ద్వారా ఉద్యాన ఉత్పత్తుల సేకరణ, నిల్వ, సరఫరా వ్యవస్థలను అభివృద్ధి చేయాలి. ఇందుకోసం ప్రత్యేక ప్రోత్సాహకాలు కల్పించాలి. పంటల నిల్వ, రవాణా నష్టాలను తగ్గించే ‘కోల్డ్ చైన్, లాజిస్టిక్ సిస్టమ్” అభివృద్ధి చేయాలి. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఉద్యాన ఉత్పత్తులను నగరాలకు, ఎగుమతుల కోసం రవాణా సబ్సిడీలు ఇవ్వాలి. ఎగుమతులకు అనుకూలమైన ప్రత్యేక జోన్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయాలి. గత 5-10 సంవత్సరాల ధరలను పరిగణనలోకి తీసుకుని పండ్లు, కూరగాయలకు కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) లేదా ధర హామీ వ్యవస్థ తీసుకురావాలి. పంట బీమా విధానంలో ఉద్యాన పంటలకు ప్రత్యేక రక్షణ కల్పించాలి. యువత ఉద్యాన రంగంలోకి రావడానికి స్టార్టప్ ప్రోత్సాహకాలు ఇవ్వాలి. కనీసం రెండేళ్ల ఒప్పంద సాగుకు మద్దతు కల్పించాలి. చదువుకున్న యువత ఈ రంగంలోకి వస్తే భారీ మార్పులు సాధ్యమవుతాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాసెసింగ్ ఇండస్ట్రీలను ఏర్పాటు చేసి విలువ ఆధారిత ఉత్పత్తులను పెంచాలి. సేంద్రియ సాగును భారీగా ప్రోత్సహించాలి. దీనికోసం ప్రత్యేక కార్యాచరణ అవసరం. నగరాల్లో మిద్దె తోటల (టెర్రస్ గార్డెనింగ్) అభివృద్ధికి ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి. ఇవన్నీ అమలు కావాలంటే రాష్ట్ర ఉద్యాన శాఖ పటిష్టత అత్యంత ముఖ్యమైన అంశం.‘రాష్ట్ర రైతు ఆదాయాన్ని మార్చగలిగే ఉద్యాన శాఖే, అధికారుల సంఖ్య పరంగా అత్యంత బలహీన స్థితిలో ఉండటం నిజంగా విస్మయకరం.” రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వడిసిన వేసవి సెలవులు...

ఇక బడిబాట పట్టనున్న విద్యార్థులు
నేడు పాఠ్యపుస్తకాల పంపిణీ
6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా వర్క్ బుక్స్
202627 అకడమిక్ క్యాలెండర్ విడుదల
ప్రతి మూడో శనివారం నో బ్యాగ్ డే
బ్రేక్ ఫాస్ట్ పథకం అమలు
ఒకటి నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు రెమిడియల్ తరగతులు
ఈనెల 19 వరకు బడిబాట

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : వేసవి సెలవులు వడిసాయి. ఆట,పాటలకు స్వస్తి పలికి విద్యార్థులు ఇక బడిబాట పట్టనున్నారు. ఏప్రిల్ 24 నుంచి జూన్ 14 వరకు ప్రభుత్వము పాఠశాలలకు వేసవి సెలవులు ఇచ్చిన సంగతి తెలిసిందే. నేడు తిరిగి పాఠశాలలు వేసవి సెలవల అనంతరం పున ప్రారంభం కానున్నాయి. యాభై రోజుల పాటు ఆట, పాటల్లో మునిగి తేలిన విద్యార్థులు నేటి నుంచి పాఠశాలలకు వెళ్ళనున్నారు. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పండుగ వాతావరణం లో పాఠశాలలను పున ప్రారంభించే చర్యలను తీసుకున్నారు. ఇప్పటికే బడిబాట కార్యక్రమం గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు బడిబాట కార్యక్రమం కొనసాగుతుంది. ఈనెల 19 వరకు బడిబాట నిర్వహించేలా ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఉపాధ్యాయులు గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తున్నారు. ఇప్పటికే ఆయా పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు చేరాయి. జిల్లా కేంద్రాల నుండి మండల కేంద్రాలకు ఆ తర్వాత పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను చేర్చారు. నేడు పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేసేందుకు విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు తగిన ఏర్పాట్లు సిద్ధం చేశారు. సరఫరా కాని పుస్తకాలను రెండవ విడతలో అందజేయనున్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూల్స్ లో చదువుతున్న 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా వర్క్ బుక్స్ అందజేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే వర్క్ బుక్స్ పాఠశాలలకు చేరాయి. వాటిని కూడా విద్యార్థులకు అందించనున్నారు. ఈ వర్క్ బుక్స్ విద్యార్థులకు ఎంతగానో ప్రయోజనాన్ని కలిగించనున్నాయి. ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల యూనిఫాం అందజేయాలి. కానీ ఈసారి క్లాత్ రావడం ఆలస్యమైంది. మహిళా సమాఖ్యలకు యూనిఫామ్ కుట్టే బాధ్యతలను అప్పగించారు. ప్రస్తుతం యూనిఫామ్ కుడుతున్నారు. విద్యార్థులకు యూనిఫామ్ అందించడంలో కొంత జాప్యం జరిగే అవకాశం ఉంది. వేసవి సెలవులకు ముందే విద్యార్థుల కొలతలను తీసుకొని కుట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. కానీ క్లాత్ అందడం ఆలస్యం కావడంతో సకాలంలో యూనిఫామ్ విద్యార్థులకు అందని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ పాఠశాలల్లో కొంతకాలంగా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ విద్యా సంవత్సరం నుంచి బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని కూడా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. మెనూ కూడా ప్రకటించారు. పూరి, బోండా, చపాతి, ఇడ్లీ, ఉప్మా తదితర అల్పాహారాన్ని అందించాలని నిర్ణయిస్తూ రోజువారి మెనూ రూపొందించారు. నేటి నుండి పాఠశాలల్లో అమలు చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇక పాఠశాల సమయానికి ముందు విద్యార్థులు పాఠశాలలకు చేరుకొని బ్రేక్ ఫాస్ట్ చేసి తరగతులకు హాజరై ఆ తర్వాత మధ్యాహ్నం భోజనం చేసి తిరిగి తరగతులకు హాజరై పాఠశాల సమయం ముగియగానే సాయంత్రం ఇళ్లకు వెళ్ళవచ్చు. బ్రేక్ ఫాస్ట్ పథకం కూడా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యతో పాటు హాజరు శాతం పెంచేందుకు ఎంతగానో దోహదపడుతుంది. ఈ క్రమంలోనే ప్రభుత్వము బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని కూడా ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. కాగా 202627 విద్యా సంవత్సరం క్యాలెండర్ కూడా ప్రభుత్వం విడుదల చేసింది. ఈ క్యాలెండర్ ప్రకారం విద్యా బోధనతో పాటు విద్యార్థులకు ప్రతిరోజు క్రీడలు నిర్వహించాలి. పిల్లలతో కథలు, పత్రికలు, మ్యాగజైన్లు ప్రతిరోజు అరగంట చదివించాలని ప్రభుత్వము ఆదేశాలు జారీ చేసింది. ప్రతిరోజు తరగతి గదిలో ఐదు నిమిషాల పాటు విద్యార్థులు యోగ నిర్వహించేలా చూడాలి. ప్రతినెల మూడవ శనివారం నో బ్యాగ్ డే అమలు చేయాలని అకడమిక్ క్యాలెండర్లో పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం 227 రోజులు పాఠశాలలు పనిచేస్తాయి. పదవ తరగతి సిలబస్ 2027 జనవరి 10వ తేదీ నాటికి పూర్తి చేయాలి. మిగిలిన తరగతుల సిలబస్ ఫిబ్రవరి 28 నాటికి పూర్తి చేసి వార్షిక పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలి. 2027 మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహిస్తారు. ఒకటి నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు భోజన విరామం తర్వాత సెప్టెంబర్ వరకు ప్రతిరోజు ఒక సబ్జెక్టుపై రెమెడియన్ తరగతులను నిర్వహించాలని క్యాలెండర్లో పేర్కొన్నారు. ఈ క్రమంలో వెనుకబడిన విద్యార్థులు సబ్జెక్టులపై అవగాహన పెంపొందించుకుంటారు.



సర్కార్ ఆశయాలకు తూట్లు..

మహారాష్ట్రకు తరలిపోతున్న రేషన్ సన్నబియ్యం..

ఖాజీపేట- బలార్షా రాత్రి రైలుబండిలో.. లైట్రిన్ గదుల్లో సన్నబియ్యం తరలింపు..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు అప్పుసప్పులు చేసి నాడు ఎన్‌టి రామారావు ప్రవేశపెట్టిన రెండు రూపాయల కిలో బియ్యం మొదలుకుని 2023 సాధారణ ఎన్నికలు జరిగే వరకు ఆయా పాలక ప్రభుత్వాలు పేదలైన అర్హులందరికి రేషన్ షాపుల ద్వారా సంవత్సరాల తరబడి దొడ్డు బియ్యాన్ని ప్రజలకు సరఫరా చేస్తూ వచ్చారు. కరోనా మహమ్మరి సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ బియ్యాన్ని ఒక రూపాయి కిలో చొప్పున సరఫరా చేసిన అనంతరం కరోనా లాక్‌డౌన్ సమయంలో ప్రజలకు ఇచ్చే రేషన్ బియ్యం జూన్ వరకు ఉచితంగా సరఫరా చేసారు. ఒక్కసారిగా ఒక వ్యక్తి 18కిలోల చొప్పున బియ్యం రావడంతో పట్టణాలల్లో, పల్లెల్లో ఒక్కొక్క కుటుంబంలో ఒక్కసారిగా క్వింటాళ్ల కొద్ది బియ్యం నిల్వలు పెరిగిపోయాయి. దీంతో రేషన్ బియ్యం పక్కదారి పడుతుండడంతో ప్రభుత్వాల ఆశయాలకు తూట్లు పడుతున్నాయి.

ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా సన్నబియ్యం పథకాన్ని అమలు చేస్తుండడంతో అనేక మంది డీలర్లు లబ్ధిదారుల నుండి 15-25 రూపాయల కిలో చొప్పున కొనుగోలు చేసి 30రూపాయలకు బ్రోకర్లకు బియ్యం సరఫరా చేసే మాఫీయాలకు డీలర్ల నుండి ఇతర బియ్యం మాఫీయాల నుండి వందలాది క్వింటాళ్ల సన్నబియ్యం ఈ ప్రాంతంలో అమ్ముకుంటే బయటపడుతామన్న భయంతో కొంత మంది వ్యక్తులు రోజుకు 50క్వింటాళ్ల నుండి 100 క్వింటాళ్ల వరకు రైలు బండ్లలో మహారాష్ట్రలోని వీరుర్, మనిగార్, బాలార్షా ప్రాంతానికి తరలిస్తున్నారు. ఇందులో భాగంగానే శనివారం రాత్రి 11.30 ప్రాంతంలో ఖాజీపేట నుండి బాలార్షా వెళ్తున్న బలార్షా ఎక్స్‌ప్రెస్ రైలు బండిలోని ఎనిమిది బోగిలీలలో లైట్రిన్, బాత్రూమ్‌లలో 50కిలోలు ఉన్న సంచులలో ఒక్కొక్క లైట్రిన్‌లలో 4-6క్వింటాళ్ల బియ్యం వేసుకుని రైలు బండిలో తరలిస్తున్న దృశ్యం ప్రభాతవార్త కెమెరాకు చిక్కింది. సన్నబియ్యం సరఫరా చేసే మాఫీయా వ్యక్తులు రాత్రి వేళల్లో అధికారుల నేఘా ఉండకపోవడంతో ఖాజీపేట నుండి నిత్యం బలార్షా వైపు వెళ్లే ఈ రైలు బండిలో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని ఉప్పల్, జమ్మికుంట రైల్వేస్టేషన్‌లలో ఫ్లాట్ ఫాం చివరలో బియ్యం బస్తాలను రైలులో ఎక్కించి ఇద్దరు లేక నలుగురు వ్యక్తులు నిత్యం సన్నబియ్యాన్ని మహారాష్ట్రంలోని వెరూర్, మనిఘర్ ప్రాంతానికి తరలించి అమ్ముకుంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సనన్న వడ్లను రైతుల నుండి నేరుగా అదనంగా బోనస్ చెల్లించి కొనుగోలు చేసి మిల్లర్లకు సిఎంఆర్ కింద ధాన్యాన్ని ఇచ్చి అక్కడి నుండి ప్రభుత్వ గోదాంలకు తరలించిన ఈ సన్నబియ్యం ప్రభుత్వానికి కిలోకు 48రూపాయలు చొప్పున చెల్లించి ప్రజలకు ఉచితంగా అందజేస్తుంది. ఈ బియ్యం మీద కన్నువేసిన దళారులు గత మూడు మాసాలుగా ఇబ్బడి ముబ్బడిగా రేషన్ కార్డులు పొందిన వారి కుటుంబాల నుండి డబ్బులు ఆశలు చూపించి కొనుగోలు చేసి ఈ అక్రమ వ్యాపారానికి పాల్పడుతున్నారు.

రేషన్ షాపులలో కైవేసి (వేలిముద్ర) తీసుకుని వాళ్లే కొనుగోలు చేస్తున్నారు..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ షాపు డీలర్లకు నేరుగా ప్రభుత్వ గోదాంల నుండి వారికి ఉన్న కోటా ప్రకారంగా సన్నబియ్యాన్ని సరఫరా చేస్తుంది. కొంతమంది లబ్ధిదారులు వారి అవసరాల కోసం సాయంత్రం వేళల్లో రేషన్ షాపులకు వెళ్లి కుటుంబంలోని వ్యక్తి ఒకరు రేషన్ కార్డు నెంబర్ ఇచ్చి కేవైసి చేపించి ఆ కుటుంబానికి రావల్సిన 24-60 కిలోల వరకు రేషన్ షాపు డీలర్లు కిలోకు 15-25 రూపాయల చొప్పున లబ్ధిదారులకు సొమ్ములు చెల్లించి బియ్యం ఇచ్చినట్లుగానే వారి కేవైసిలో నమోదు చేసుకుంటున్నారు. అలా పొగు చేసిన బియ్యాన్ని రేషన్ బియ్యం డీలర్లు బియ్యం సరఫరా చేసే మాఫీయాలకు అధిక ధరలకు అమ్ముకుంటున్నట్లు రేషన్ కార్డు కల్గిన లబ్ధిదారులు బాహాటంగా చెబుతున్నారు. బియ్యం బయట పోగు చేయడానికి కొంత మంది వ్యక్తులు ఉదయం 4గంటల నుండి 6గంటల వరకు సాయంత్రం 8గంటల నుండి రాత్రి 12గంటల వరకు పట్టణాలలో, గ్రామాలలో ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని సేకరించుకుని రాత్రి వేళల్లో నడిచే రైలు బండ్లలో మహారాష్ట్ర ప్రాంతానికి సన్నబియ్యం సరఫారా కొనసాగుతుంది. ఈ అక్రమ బియ్యం రవాణాపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలని రేషన్ డీలర్లపై మూడో కన్ను వేయ్యాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

జనగణనలో సరైన గణాంకాలను ప్రభుత్వానికి అందించాలి

-మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుటం పురుషోత్తం పటేల్
-చట్టసభల్లో సముచిత వాటా కోసం ఐక్య పోరాటాలకు పిలుపు
-పెద్దపల్లి ఆరఆర్ గార్డెన్‌లో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల ప్రక్రియ
-మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షునిగా జడల సురేందర్ ఏకగ్రీవం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రస్తుతం జరుగుతున్న జనగణనలో మున్నూరు కాపుల సంఖ్యను తక్కువగా చూపుతున్నారని, ఇది సామాజిక, రాజకీయ వాటాను దెబ్బతీస్తుందని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుటం పురుషోత్తం పటేల్ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని అధిగమించేందుకు ప్రతి యువకుడు బాధ్యతగా గ్రామాల్లోని ఇంటింటి వివరాలను సేకరించి, సరైన గణాంకాలను ప్రభుత్వానికి అందించాలని పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆరఆర్ గార్డెన్‌లో ఆదివారం మున్నూరు కాపు సంఘం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల నిర్వహణ అధికారి సాదుల వెంకటేశ్వర్ పటేల్ పర్యవేక్షణలో ప్రశాంతంగా ముగిసింది. ఈ ఎన్నికల్లో 23వ వార్డు కౌన్సిలర్ జడల సురేందర్ జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికవగా, పుటం పురుషోత్తం పటేల్ ఆయనకు నియామక



పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పుటం పురుషోత్తం పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపులు అన్ని రంగాల్లోనూ రాణించే సత్తా కలిగిన వారని కొనియాడారు. చట్టసభల్లో మున్నూరు కాపులకు రావాల్సిన సముచిత వాటాను సాధించుకునేందుకు సంఘం ఐక్యంగా పోరాడాలన్నారు.జిల్లా కేంద్రంలో మున్నూరు కాపుల కోసం ఒక అధునాతన కమ్యూనిటీ హాల్, పేద విద్యార్థుల కోసం ప్రత్యేక హాస్టల్ ఏర్పాటు చేయడమే తమ తక్షణ లక్ష్యమని, దీని కోసం స్థల సేకరణకు సంబంధించి ప్రభుత్వం, స్థానిక నాయకుల మద్దతును కట్టుకొని నూతన అధ్యక్షుడు ముందుకు సాగాలన్నారు. కుల సంఘం అనేది కేవలం సంఘటితం కావడం మాత్రమే కాదని, అన్ని కుల సంఘాలతో సమన్వయం చేసుకుంటూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. గతంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా కొనసాగిన మల్కా రామస్వామిని రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా పుటం పురుషోత్తం ప్రకటించారు. నూతన అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన జడల సురేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షునిగా ప్రకటించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, కుల ఐక్యత కోసం నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య, రాష్ట్ర కార్యదర్శి ఇసంపల్లి వెంకన్న పటేల్, మల్క రామస్వామి, ఎలువాక రాజయ్య, అమిరిశెట్టి రామస్వామి, బిరుదు క్రీష్ణ, తూముల శ్రీనివాస్, బండారు రామ్మూర్తి, ఆకుల మహేందర్, గంట రమేష్, వునుకొండ శ్రీధర్, విజయలక్షి ్మ, హరి శంకర్, ఆకుల వివేక్ పటేల్, పూదరి మహేందర్, ఉప్పు రాజ్ కుమార్, వెన్నం రవీర్, పెంచాల శ్రీధర్, వునుకొండ తిరుపతి, తూముల శ్రీనివాస్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో కుల బాంధవులు పాల్గొని నూతన అధ్యక్షుని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే..

బాధిత కుటుంబాలకు అండగా నేనున్నా అంటూ భరోసా

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో తాను ఎల్లప్పుడూ తోడుంటానని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం బీర్‌పూర్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన ఆయన, ఇటీవల వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబాలను మరియు ప్రమాదాల్లో గాయపడిన వారిని పరామర్శించారు.బీర్‌పూర్ మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపీ ధనుంజయ్ కుమారుడు ఇటీవల మరణించగా, అలాగే బీర్‌పూర్‌కు చెందిన మామిడిపల్లి రిషిక్ ఆత్మహత్య చేసుకొని మృతి చెందగా.. ఎమ్మెల్యే వారి నివాసాలకు వెళ్లి మృతుల చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, కొండంత ధైర్యాన్ని నింపారు.అదేవిధంగా తుంగురు గ్రామానికి చెందిన దన్నపూనేని



నర్సింగరావు భార్య సుజన మరణించగా, వారి కుటుంబ సభ్యులను కలిసి తన గాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయా కుటుంబాలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కొల్వాయి గ్రామ నాయకులు రామకిష్ట గంగాధర్, అలాగే తాళ్ళ ధర్మారం గ్రామ మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డిలను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ స్వయంగా పరామ ర్శించారు. వారి ఆరోగ్య పరిస్థి తిని, అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని, త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో కోలుకుంటారని వారికి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీబీ జిల్లా డైరెక్టర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, ప్యాక్స్ చైర్మన్ నవీన్ రావు, సర్పంచులు రాజగోపాల్, హరీష్, రంగు లక్ష్మ ణ్, లక్ష్మ ణ్, మరియు ముఖ్య నాయకులు యేసుదాసు, రామచంద్రం గౌడ్, శీలం రమేష్, రామకృష్ణ సతీష్, బానుక సతీష్‌లతో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరెళ్లలో చోరీ...నగలు,నగదు అపహరణ

ధర్మపురి ప్రభాతవార్త:

ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన మామిడిపల్లి గోపాల్ ఇంట్లో గుర్తుతెలియని దుండగలు చొరబడి బంగారు నగలు, నగదును ఎత్తుకెళ్లారు. బాధితుడు గోపాల్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గోపాల్ రెండు రోజుల క్రితం ఇంటికి తాళం వేసి తన కుటుంబ సభ్యులతో కలిసి విజయవాడకు వెళ్లాడు. ఇంటికి తాళం ఉన్న విషయాన్ని గమనించిన దుండగలు ఇంటి వెనక వైపు నుండి లోనికి చొరబడ్డారు.ఇంట్లో దాచిన ఏడున్నర తులాల బంగారు నగలతో పాటు రూ.1లక్ష ఎత్తుకెళ్లారు. పోలీసులు సంఘటన చేరుకుని,విచారణ చేపట్టారు.

నేరాలు-దారుణాలు

అనుమానం తో భార్యను కడతెర్చిన భర్త

అంతర్గాం, ప్రభాతవార్త :

అంతర్గాం మండల పరిధిలోని ముర్మూర్ గ్రామంలో అనుమానం నెపం తో భార్య ను భర్త గొడ్డలి తో హత్య చేసిన సంఘటన శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. అంతర్గాం ఎస్. ఐ. బోయ వెంకటస్వామి తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు ముర్మూర్ కు చెందిన నంది లక్ష్మికి గత 25 సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన నంది రాయమల్లు తో వివాహం జరిగింది. గత కొన్ని రోజులుగా భార్య వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నదని అనుమానం తో భర్త రాయమల్లు భార్య లక్ష్మి పై కోపం పెట్టుకున్నాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య కుటుంబ కలహాలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి భార్యలక్ష్మి ఇంట్లో నిద్రిస్తూ ఉండగా భర్త రాయమల్లు గొడ్డలి తో మెడ పై దాడి చేసి నరికి హత్య చేసి పారిపోయాడు.మృతురాలికి ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. హత్య సంఘటన విషయం తెలుసుకున్న రామగుండం సి. ఐ. కృష్ణ కుమార్, అంతర్గాం ఎస్.ఐ.బోయ వెంకట స్వామిలు సంఘటన స్థలాన్ని సందర్శించి శవ పంచనామ నిర్వహించి పోస్ట్ మార్టం కోసం మృతదేహాన్ని గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలి సోదరుడు కన్నయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

శ్రీ ఆది మల్లికార్జున స్వామి గుడిలో చోరీ

హుండీ దోచుకెళ్లిన దుండగులు

ముత్తారం, ప్రభాతవార్త:



మండలం పారుపల్లి శ్రీ ఆది మల్లికార్జున స్వామి గుడిలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. గుర్తు తెలియని దుండగులు ఆలయంలోకి చొరబడి హుండీ తాళాలు పగలగొట్టి అందులోని డబ్బును దోచుకెళ్లారు. ఉదయాన్నే ఆలయం తెరిచేందుకు వచ్చిన పూజారి ఆలయంలో చోరీ జరిగినట్లు గుర్తించారు. వెంటనే కుల పెద్దలకు సమాచారం అందించగా, వారు అక్కడికి చేరుకొని పరిశీలించారు.

పామాయిల్ తోటకు అగ్నిప్రమాదం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని లక్ష్మీపురం గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దంపేట గ్రామ రైతు పల్నాటి సదా శివారెడ్డి పామాయిల్ తోట ప్రమాద వషాత్తు ఆదివారం సుమారు 150 చెట్లు పూర్తిగా కాలిపోయాయి. బాధిత రైతు సుమారు 3 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు సంఘటన తెలియగానే స్థానిక సర్పంచ్ మ్యాకల లావణ్య జనార్దన్ రెడ్డి పందిల్ల సర్పంచ్ మిట్టపల్లి కొంరయ్య పందిళ్ళ మాజీ ఎంపీటీసీ రావి సదానందం ఉపసర్పంచ్ దర్మల రవి మాజీ సర్పంచ్ అటికం శంకర్ బాధిత రైతును ఓదార్చారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ముస్తాబాద్ ప్రభాత వార్త:



మొర్రాయి పల్లి గ్రామా శివారులో పేకాట ఆడుతున్న 7 గురు వ్యక్తులను ఆదివారం పట్టుకొని వారి వద్ద నుండి 3200 రూపాయలను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్టు ముస్తాబాద్ ఎస్సై జ్యోతి తెలిపారు.

అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:

పట్టణంలోని సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో పవిత్రమైన అన్నపూర్ణ అమావాస్య సందర్భంగా అన్నప్రసాద వితరణ నిర్వహించారు .దేవాలయ 67వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అన్నపూర్ణేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం గోపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించి ప్లాస్టిక్ రహిత కార్యక్రమంగా నిర్వహించామని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా అందరం ప్లాస్టిక్ రహిత సమాజాన్ని



తీసుకురావాలన్నారు. ఈ అన్న ప్రసాద వితరణకు సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, కమిటీ చైర్మన్ వనపరి చంద్రమోహన్,కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, వార్డు మాజీ కౌన్సిలర్ బట్టు సునీల్, కమిటీ కన్వీనర్ గంప శివకుమార్, కోశాధికారి మంచాల రమేష్, కమిటీ సభ్యులు శ్రీపతి రమేష్, కట్కం రంజిత్, కంఠం సదాశివ్, మంచాల రాజలింగం, పల్లెర్ల మహేందర్, లింగ ఉదయ్, అల్లాడి మహేష్,బండ్ల రవి,ఓటరికారి చిన్న రాజన్న, తాటికొండ కృష్ణప్రహ్లాద్, వనపర్తి ఆంజనేయులు, ఆడెపు నరేష్,నార్ల ప్రకాష్, చాడ శ్రీనివాస్, రామగిరి మధు, పదాల గణేష్, భాస్కర్, అడ్వాల ప్రభాకర్, గరిపెల్లి శ్రీనివాస్ మహిళా సభ్యులు వనపర్తి రమ్య, గంప రమ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

సామూహిక కుంకుమార్చనలు

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శనివారం ఉదయం ప్రారంభమైన అఖండ లలిత సహస్రనామ, వాసవి మాత పారాయణం ఆదివారం రోజున ఉదయం 9 గంటలకు ముగిసింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పాలెపు రాము శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి అధిక వాయనం మహిళలు



సమర్పించారు. అనంతరం సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు పడిగేల శ్రీనివాస్ ,ఎల్మి బుచ్చన్న, పడిగెల పవన్, పి ఆర్ ఓ బట్టు హరికృష్ణ, మాజీ అధ్యక్షులు నీలి కాశీనాథం, కోటగిరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

సమయస్ఫూర్తితో తప్పిన భారీ ప్రమాదం

గ్యాస్ సిలిండర్ మంటలను

అదుపులోకి తెచ్చిన అగ్నిమాపక, పోలీస్ సిబ్బంది

మేడిపల్లి, ప్రభాతవార్త :



మేడిపల్లి మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో గ్యాస్ సిలిండర్ లీక్ ప్రమాదం సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో ప్రమాదం తప్పింది. గ్రామానికి చెందిన బండ్ల రమాదేవి ఇంట్లో గ్యాస్ సిలిండర్‌కు అకస్మాత్తుగా మంటలు అంటుకోవడంతో కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న మేడిపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి వెంటనే స్పందించి స్థానిక పోలీసు సిబ్బంది, జగిత్యాల అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి వేగంగా చేరుకుని మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. వారి తక్షణ చర్యల వల్ల ఎలాంటి నష్టం జరగకపోవడం స్థానికులకు ఊరటనిచ్చింది. అనంతరం అగ్నిమాపక అధికారులు గ్యాస్ సిలిండర్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాద సమయంలో పాటించాల్సిన భద్రతా చర్యలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ నాగరాజు, అగ్నిమాపక అధికారి మధు, ఎఫ్ఎఫ్‌టీ రమేష్ నాయక్, ఎఫ్ఎం రాజేందర్, హోంగార్డ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సన్నద్ధం

మహబూబాబాద్ రూరల్,జూన్14,ప్రభాతవార్త:

కేంద్రంలోని బీజేపి ప్రధాని నరేంద్రమోడీ అవలంభిసునతన్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు ప్రజలు సన్నద్ధం అవుతున్నారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య తెలిపారు. ఆదివారం గునిగంటి రాజన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపచంలో అమెరికన్ సామ్రాజ్యవాదం దూకుడు వలన యుద్ధం ప్రారంభమైందని తద్వారా ఆయిల్ ధరలు పెరుగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమయంలో ప్రజలను ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం ప్రజలపై మరింత భారం మోపుతుందని మండిపడ్డారు. ప్రజలు పోరాటాలకు సిద్ధం కాకుండా ఉండడానికై కులం, మతం పేరుతో విభజించి పాలిస్తున్నారన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామిలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైయ్యారన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో మిలిటెంట్ పోరాటాలకు సిపిఎం సిద్ధం అవుతుందని ప్రజలు పెద్దఎత్తున మద్దతు తెలుపాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.నాగయ్య, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, శెట్టి వెంకన్న, వైస్ చైర్మన్ సూర్ణపు సోమయ్య, ఆకుల రాజు, వీరయ్య, ఉపేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



మిషన్ భగీరథ కార్మికుల హక్కుల సాధనకై కమిటీ ఏర్పాటు

మరిపెడ,జూన్14,ప్రభాతవార్త:

మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం, ఉద్యోగ భద్రత, కనీస వేతనాల అమలు కోసం కార్మికులందరూ ఐక్యంగా ముందుకు రావాలని మిషన్ భగీరథ ప్లాంట్ అధ్యక్షుడు రాయల శ్రీను పిలుపునిచ్చారు. మండలంలోని అబ్బాయిపాలెం మిషన్ భగీరథ ప్లాంట్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 12సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు నేటి వరకు కనీస వేతనాలు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సంక్షేమం, వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పనిచేయడానికి నూతన కమిటీ కృషిచేస్తుందన్నారు. ఈ సందర్భ ంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా రాయల శ్రీను, ఉపాధ్యక్షునిగా మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా సైదులు, వెంకట్, కోశాధికారిగా సైదులు, అనిల్, కార్యదర్శిగా దయాకర్, రాష్ట్ర మీడియా అడ్వైజర్‌గా నవీన్‌లతో పాటు 30మంది సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు.

బయ్యారం పెద్దచెరువు కాలువలకు మరమత్తులు చేపట్టాలి

-కల్పన సునీల్‌నాయక్

బయ్యారం,జూన్14,ప్రభాతవార్త:



బయ్యారం పెద్దచెరువు కాలువలకు శాశ్వత మరమత్తులు చేపట్టి చివరి ఆయకట్టుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సాగునీరు అందించాలని బీఆర్ఎస్ పార్టీ బయ్యారం మండల నాయకురాలు కల్పనసునీల్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పెద్దచెరువుకు సంబందించిన కలువలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నాట్లు వేసే సమయంలో అధికారులు హడావిడిగా కాలువల మరమత్తులు తూతూ మంత్రంగా చేపడుతూ చేతులు దులుపుకుంటున్నారని వివరించారు. ఖరీఫ్ పంట ప్రారంభమై జూన్ నెలలోనే నైరుతి రుతుపవనాల రాకతో మండలంలో ఏజెన్సీ ఎగువ ప్రాంతంలో భారీ వర్షం నమోదు అయి చెరువులోకి భారీగా నీరు చెరే అవకాశం ఉన్నందున ముందస్తుగా కలువలకు వెంటనే ప్రభుత్వం శాశ్వత మరమత్తులు చేపట్టి ఆయకట్టు సాగు రైతులకు సక్రమంగా నీరు అందించాలని ఆమె కోరారు. లేనియెడల మండల రైతులతో కలసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

పర్యావరణ రక్షణ అందరి బాధ్యత

మొక్కలు నాటిన బీఆర్ఎస్ శ్రేణులు

మేడిపల్లి, ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షి ంచాలని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. ఆదివారం మండలంలోని కట్లకుంట్ల గ్రామంలో మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా దాదాపు 200 మొక్కలను ఆయన చేతుల మీదుగా బిఆర్ఎస్ యూత్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షి ంచాలని, మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యత కూడా చేపట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులు గోపి, కమల్ గౌడ్ ను అభినందించారు. బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మహిళ నాయకురాలు పావని గౌడ్ మాట్లాడుతూ ధర్మాన్ని ఏ విధంగా కపాడిన వారు గొప్ప వాళ్ళు అవుతారో మొక్కలను కూడా నాటి వాటిని రక్షి ంచిన వారు కూడా గొప్పవాళ్ళు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సుమలత రంజిత్, అజిత్ రావు, మకిలి దాసు, గంగారెడ్డి, మేడిపల్లి ఫ్యాక్స్ చైర్మన్ మిట్టపల్లి రమేష్ రెడ్డి, నాయకులు పన్నాల రాజేశ్వర్ రెడ్డి, ఆదిరెడ్డి, అదే లక్షి ్మ రాజ్యం, బన్న రాజేందర్, కోఆప్షన్ సభ్యులు హైమద్, మహిళా నాయకులు స్రవంతి, ఉమ్మడి మేడిపల్లి మండల బి ఆర్ ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



డా.బి.ఆర్ అంబేద్కర్ గొప్పతనం ప్రతి దేశ పౌరుడు తెలుసుకోవాలి

-ఎస్సీ ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మల్యాల సతీష్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, డిక్కీ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహించే అంబేద్కర్ స్మరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ..దేశంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ జీవితాంతం పోరాడారని,భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కల్పించేందుకు ఆయన విశేష కృషి చేశారని, మూక్ నాయక్, జనతా,బహిష్కృత భారత్ వంటి పత్రికలతో పీడిత ప్రజల సమస్యలపై ప్రశ్నించారని, రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రజలు తెలుసుకోవాలని, ఈ రోజుల్లో కూడా కుల వివక్ష చూపించే కొందరు మూర్ఖులు ఉన్నారని వారు అంబేద్కర్ గొప్పతనం తెలుసుకొని మాట్లాడాలని సూచించారు.అంబేద్కర్ త్యాగాలు, రాజ్యాంగ రూపాకల్పనలో అంబేద్కర్ పాత్ర చారిత్రాత్మకమని, సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందాలని, బహుజనులు రాజ్యాంగం పట్ల అవగాహన పెంపొందించుకుంటూ సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువత అంబేద్కర్ ఆలోచనలను అధ్యయనం చేసి సమాజాభివృద్ధికి ఉపయోగించుకోవాలని సూచించారు.డిక్కీ జిల్లా కో ఆర్డినేటర్ నల్ల శ్యామ్ మాట్లాడుతూ..సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం వంటి విలువలను దేశ ప్రజలకు అందించిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని ప్రజల్లో విస్తృతంగా చాటేందుకు ప్రతి ఆదివారం ఈ స్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అంబేద్కర్ ఆశయాల సాధనకు విద్య, చైతన్యం, సామాజిక ఐక్యత అవసరమని, యువత ఆయన బాటలో నడిచి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మరియు పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్,మట్టిపూలు పత్రిక సంపాదకులు తక్కళ్ళ దేవయ్య, తెలంగాణ శక్తి ఎడిటర్ ఆనంతుల కాంతారావు, మాల మహానాడు అఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్, బిఎస్పి జిల్లా అధ్యక్షులు బొల్లంపల్లి సంపత్ కుమార్, దళిత క్రిస్టియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముద్దమళ్ళ ఆనంద్ ప్రవీణ్ కుమార్, 16వ వార్డు కౌన్సిలర్ దుమాల రాజ్ కుమార్, బొల్లం ప్రభాకర్, రుద్ర మనోహర్, సుంకరిపల్లి అశోక్, సిరికొండ మాజీ సర్పంచ్ దాసరి లచ్చయ్య, దమ్మ నర్సయ్య,న్యాయవాది రాగం రమేష్, దాసరి శ్రీనివాస్, దాసరి హరి,దాసరి రమేష్, తదితర అంబేద్కర్ వాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పెద్దపల్లి టౌన్ ఎస్ఐగా కే. నరేష్ బాధ్యతల స్వీకరణ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై)గా కే. నరేష్ శనివారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన మునుపటి ఎస్సై బదిలీ కావడంతో, ఆయన స్థానంలో నరేష్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న కొత్త ఎస్సైకి అక్కడి సిబ్బంది, తోటి పోలీస్ అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్సై కే. నరేష్ మీడియాతో మాట్లాడారు. పెద్దపల్లి పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు తాము మొదటి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. పట్టణంలో ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు, అసాంఘిక శక్తుల ఆటలు సాగనివ్వబోమని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో గస్తీని మరింత ముమ్మరం చేస్తామని, అనుమానితులపై నిరంతరం నిఘా ఉంచుతామని తెలిపారు. ప్రజలకు రక్షణ కల్పించడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటామని, బాధితులు ధైర్యంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి తమ ఫిర్యాదులను అందజేయవచ్చని పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అవలంబిస్తూ, ప్రజలకు నమ్మకమైన సేవలు అందిస్తామని చెప్పారు.

చింతకుంట సుధాకర్‌రావు స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం చీమల పేట గ్రామంలో చింతకుంట సుధాకర్ రావు స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం స్థానిక నాయకులు,గ్రామ పాలకవర్గం సభ్యులు ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి స్పాన్సర్ గా ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు,ఉప సర్పంచ్ తొంటి మధుకర్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మధుకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తూ,ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలియజేశారు.రాబోయే రోజుల్లో క్రీడల ద్వారా గ్రామానికి మంచి పేరును తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లంక స్వామి, పంచాయతీ కార్యదర్శి అంజలీధర్,వార్డు సభ్యులు,మాజీ సర్పంచ్ తొంటి పద్మ బుచ్చయ్య,కోఆర్డినేట్స్, క్రీడాకారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బొందుకూరి శ్రీనివాస్‌ని సన్మానించిన భారత్ సురక్ష సమితి నాయకులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



ఆఖిల భారత విశ్వకర్మ మహాసభ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ (కరీంనగర్ జగిత్యాలసిరిసిల్లపెద్దపల్లి) నియమితులైన బొందుకూరి శ్రీనివాస్‌ని భారత్ సురక్ష సమితి నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎసిస్ రాజు,కౌన్సిలర్ అరవ లక్ష్మి, చిట్లా గంగాధర్ , వేముల దెవరజం, పురుషోత్తం, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి రాజేశం గౌడ్ పరామర్శించిన మాజీమంత్రి పెద్దిరెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మాజీ సీనియర్ మంత్రి,తెలంగాణ రాష్ట్ర తొలి ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గోడిశెల రాజేశం గౌడ్‌ను ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పలువురు ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు.ఇటీవల ఆయనకు మోకాలి మార్పిడి శస్త్రచికిత్స జరిగిన విషయం విదితమే.ఈ నేపథ్యంలో జగిత్యాల వాస్తవ్యులు, ప్రముఖ వ్యాపారవేత్త అవారి రవీందర్, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ చలనచిత్ర నిర్మాత అలెక్స్ ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.రాజేశం గౌడ్ శస్త్రచికిత్స అనంతరం త్వరగా కోలుకుని, సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజా జీవితంలోకి రావాలని వారు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ప్రజాసేవలో ఆయన అందించిన విశిష్ట సేవలను, ప్రజలతో ఆయనకు ఉన్న చిరస్మరణీయ అనుబంధాన్ని ప్రముఖులు కొనియాడారు.



ఉత్తమ రైతుగా ఎంపికైన రామకృష్ణను సన్మానించిన దావ వసంత సురేష్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



ఆదర్శవంతమైన సాగు పద్ధతులతో రాణిస్తున్న జగిత్యాల మండలం రూరల్ వెల్దుర్తి గ్రామానికి చెందిన ప్రగతిశీల రైతు కోలగాని రామకృష్ణ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఫౌండేషన్ దినోత్సవాల సందర్భంగా 'ఉత్తమ రైతు' పురస్కారానికి ఎంపికయ్యారు.ఈ నేపథ్యంలో జగిత్యాల జిల్లా పరిషత్ తొలి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ ఆదివారం రామకృష్ణను ఆయన నివాసంలో అభినందించారు.ఈ సందర్భంగా రామకృష్ణను శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేస్తూ తోటి రైతులకు ఆయన దిక్సూచిగా నిలిచారని ఈ సందర్భంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆనంద్‌రావు,ప్రవీణ్ గౌడ్, సదాశివరావు,ఉప సర్పంచ్ శేఖర్,గంగారెడ్డి, శ్రీనివాసరావు,మల్లారెడ్డి,లక్ష్మీరాజం, రవీందర్‌రావు,రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాజన్న ఆలయ అభివృద్ధికిరూ.1,00,116 విరాళం

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కోసం కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం భోగంపాడు గ్రామానికి చెందిన కల్లం రాధిక రాజారెడ్డి దంపతులు రూ.1,00,116 విరాళాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఈ విరాళాన్ని ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మకు అందించారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు స్వామివారి ఆశీర్వచనాలు అందజేసి, శేషవస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.



పెనుగాలికి పేదల ఇల్లు ధ్వంసం

ఓదెల,ప్రభాతవార్త:





ఓదెల మండలంలోని గుంపుల గ్రామానికి చెందిన మామిడి వెంకటేష్ అలాగే సర్వపెద్ద సంపత్ ల ఇళ్లపై ఉన్న రేకులు శనివారం వీచిన పెనుగాలికి ఒక్కసారిగా ఎగిరిపోయి ఇల్లు ధ్వంసానికి గురి కావడం వలన రెండు కుటుంబాలు నిరాశ్రయ స్థితికి చేరుకున్నాయి ముఖ్యంగా వెంకటేష్ కుటుంబం తీవ్ర ఇబ్బందులతో ఉంది వెంకటేష్ తల్లి దివ్యాంగురాలు కాగా, కుటుంబ పోషణ బాధ్యతలను అతనే మేకల కాపరిగా పనిచేస్తూ కుటుంబ భారాన్ని మోస్తున్నాడుఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఈ కుటుంబానికి ఇంటి రేకులు ధ్వంసం కావడం మరింత భారం మీద పడి కష్టాలను తెచ్చిపెట్టింది నివాసానికి సరైన వసతి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, ఇందిరమ్మ గృహ పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు అధికారులు స్పందించి తక్షణ సహాయం అందించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు

ఫీజుల నియంత్రణకు చట్టం తీసుకురావాలి

: బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నరేంద్ర

మెట్‌పల్లి డివిజన్ , ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజుల నియంత్రణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని బీసీ విద్యార్థి సంఘం జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు జెట్టి నరేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోని విద్యా రంగం పూర్తిగా ప్రైవేట్ సంస్థల చేతుల్లోకి వెళ్లి పోయిందని, ప్రభుత్వ రంగ విద్యాసంస్థలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ప్రైవేట్ విద్యా సంస్థలు ఏటా వేల కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నప్పటికీ సామాన్య, మధ్యతరగతి కుటుంబా లకు విద్య భారం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠ శాలలు, కళాశాలల్లో కనీస మౌలిక సదు పాయాలు లేకపోవడం,



ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉండటం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, మందుల కొరత ఉండగా, కార్పొరేట్ ఆసుపత్రులు సామాన్య ప్రజలను దోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు. వైద్య రంగంలో కూడా ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణలో లక్షలాది మంది నిరుద్యోగులు ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తున్నారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాల భర్తీ హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు ఎండి ముక్తార్, రవిచారి, అజీమ్, ముద్దున్, కార్తీక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లేయర్ కోళ్ల ఫారాల నిర్వహణలో లోపాలు

- పర్యావరణం, ప్రజారోగ్యంపై ప్రభావం



ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త : ఇబ్రహీంపట్నం మండలంలోని కొన్ని లేయర్ కోళ్ల ఫారాల్లో నిబంధనలను సక్రమంగా పాటించకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోళ్ల విసర్జనలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించకపోవడం, వ్యర్థాలను బహి రంగంగా నిల్వ చేయడం వల్ల దుర్వాసన వెదజల్లడంతో పాటు ఈగలు, దోమలు అధికంగా పెరుగుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫారాల నుంచి వెలువడుతున్న దుర్వాసన కారణంగా సమీప ప్రాంతాల ప్రజలు శ్వాసకోశ సమస్యలు, అసౌకర్యాలకు గురవుతున్నట్లు చెబుతున్నారు. కొన్ని చోట్ల వ్యర్థ జలాలను శుద్ధి చేయకుండా బయటకు వదలడం వల్ల భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన బయోసెక్యూరిటీ ప్రమాణాలను కొన్ని ఫారాలు పూర్తిగా అమలు చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. కోళ్ల మృతదేహాలను సక్రమంగా నిర్వీర్యం చేయకపోవడం వల్ల అంటువ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే నివాస ప్రాంతాలకు సమీపంలో ఏర్పాటు చేసిన కొన్ని కోళ్ల ఫారాల వల్ల స్థానిక ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతింటున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించే ఫారాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేయర్ కోళ్ల పరిశ్రమ వ్యవసాయానికి, ఉపాధికి ఎంతగానో దోహదపడుతున్నప్పటికీ, పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్య భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ఫారాల నిర్వహణ చేపట్టాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

మోదీ స్ఫూర్తితో స్వచ్ఛ కమలాపూర్

..ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం

- సర్పంచ్ పబ్బు సతీష్ పిలుపు..

కమలాపూర్: ప్రభాత వార్త.కమలాపూర్: ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తితో కమలాపూర్‌ను పరిశుభ్రంగా మార్చేందుకు స్వచ్ఛ కమలాపూర్ లక్ష్యంగా ఒక రోజు శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించామని సర్పంచ్ పబ్బు సతీష్ తెలిపారు.ప్రధాని మోదీ ప్రధాన మంత్రిగా 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా, సోమవారం నుంచి పాఠశాలలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో బడి బాగు– ఒక రోజు పేరుతో బీజేపీ ఆధ్వర్యంలో ఈ కార్య క్రమం చేపట్టారు. కమలాపూర్‌లోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొని శ్రమదానం చేశారు.పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన చెత్తను తొలగించి, మరుగుదొడ్లు, బాత్‌రూంలను పరిశుభ్రం చేశారు. విద్యార్థులు పరిశుభ్రమైన వాతావరణంలో విద్య నభ్యసించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని నిర్వాహకులు అన్నారు. ఈసందర్భంగా సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ, తల్లి దండ్రులు అన్ని వసతులతో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను



చేర్పించి విద్యతో పాటు ఖర్చును కూడా ఆదా చేసుకోవాలని కోరారు. ప్రధాని మోదీ ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ పొందిన నాయకుడిగా నిలిచి, ఆదర్శవంతమైన పాలనతో అనేక దేశాలకు స్ఫూర్తినిస్తున్నారని కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో మరిన్ని ఏళ్లు దేశానికి సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తుమ్మ శోభన్ బాబు, కనుకుంట్ల అరవింద్, మార్క అశోక్, పబ్బు సాంబయ్య, మోటం సంపత్, ఓస్కుల కీర్తన, కాల్వ కుమారస్వామి, పర్షబోయిన విజయ్, శ్రీనివాస్, జేరుపోతుల లక్ష్మణ్, బండి శ్రీకాంత్, కుమార్, శనిగరపు సంపత్, ఓస్కుల రత్నం, కరుణాకర్ రెడ్డి, భిక్షపతి, వినయ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు.



జమ్మికుంట (హుజూరాబాద్), ప్రభాతవార్త : ఈ నెల 21న హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని తెలంగాణ ఉద్యమకారులందరూ విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు డా. చెల్పూరు మధు పిలుపునిచ్చారు. ఆదివారం హుజూరాబాద్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కేకే కమిటీ తెలంగాణ ఉద్యమకారులకు వెంటనే సమగ్ర న్యాయం చేయాలని కోరారు. త్వరలో హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంక, తిమ్మాపూర్ తదితర మండలాల్లో తెలంగాణ ఉద్యమకారుల సంఘ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా అసలైన ఉద్యమకారులంతా సంఘంలో చేరి తమ హక్కుల సాధనకు కృషి చేయాలని కోరారు. నకిలీ ఉద్యమకారులను ఏరివేసి, అసలైన ఉద్యమకారులకు గుర్తింపు లభించేలా సంఘం శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని, అలాగే ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, అస్సాం రాష్ట్రాల్లో అమలవుతున్న విధంగా తెలంగాణలో కూడా ఉద్యమకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యమ సమయంలో నమోదైన పోలీసు కేసుల కారణంగా ఉద్యోగ అవకాశాలు కోల్పోయిన ఉద్యమకారులకు ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. అనంతరం తెలంగాణ ఉద్యమ నాయకుడు గుండారపు సతీష్ మాట్లాడుతూ, నకిలీ ఉద్యమకారులను తప్పనిసరిగా గుర్తించి తొలగిస్తామని తెలిపారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా అసలైన ఉద్యమకారులను గుర్తించి భూమితో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణాలు అందించి జీవనోపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. కేకే కమిటీని నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉద్యమకారుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు మోతె రమేష్, ఏం. రాజయ్య, చంద్రశేఖర్, ఈ. రాజు, డి. హరీష్‌తో పాటు వివిధ మండలాలకు చెందిన పలువురు తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.



పింఛన్ కొనసాగింపునకు హైదరాబాద్‌లో లైవ్ ఆథెంటికేషన్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణానికి చెందిన మానసిక వికలాంగులైన సంతు, సాయి అన్నదమ్ముల పింఛన్ కొనసాగింపునకు అవసరమైన లైవ్ ఆథెంటికేషన్ ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. కుటుంబ సభ్యుల విజ్ఞప్తి మేరకు మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మున్సిపల్ అధికారి రాకేష్‌తో కలిసి ఆదివారం హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ వెల్ఫేర్ సొసైటీ హాస్టల్‌ను సందర్శించి వేలిముద్రల నమోదు ప్రక్రియను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ్ రావు, మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి సూచనల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పింఛన్ ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ఠ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



మండలం లోని తిమ్మాపూర్ గ్రామం లో పెద్దమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి ఐదేళ్లకోసారి అమ్మవారి విగ్రహాన్ని అద్దకం, మరమ్మతుల నిమిత్తం మెట్పల్లికి తరలించి, ప్రత్యేక పూజలు నిర్వ హించిన అనంతరం తిరిగి గ్రామానికి తీసుకువచ్చి ప్రతిష్ఠించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ సంద ర్భంగా వారం రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆదివారం అమ్మవారి విగ్రహాన్ని గ్రామ ప్రధాన వీధుల గుండా మంగళహారతులు, డప్పు వాయిద్యాలు, పోతురాజుల ఆటపాటల మధ్య భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. అనంతరం గ్రామ శివారులోని పెద్దమ్మ తల్లి ఆలయంలో వేద మంత్రోచ్చారణల నడుమ పునఃప్రతిష్ఠ చేపట్టారు. అలాగే నూతనంగా భీమన్న విగ్రహాన్ని ప్రతిష్టాపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాస శ్రావణ్, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు చిన్న భూమయ్య, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ చిట్యాల భూమారెడ్డి, ప్రధాన కార్యదర్శి బోడ రమేష్, బోడ లింగారెడ్డి, రాజేశుని కర్ణాకర్, రాజేశుని భూమారెడ్డి, ఆకుల గోపాల్, ఏనుగు ముత్యం రెడ్డి, కాటిపల్లి రాజారెడ్డి, సల్ల సునీల్, రాజేశుని రవీందర్, చిరువేరి నడిపి దేవయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు.

సెలవుల సందడి ముగిసింది

చదువుల పండగ మొదలైంది!నేటి నుంచే స్కూళ్లు ప్రారంభం!

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

ఎండాకాలం సెలవుల్లో ఆటపాటలతో జాలీగా ఎంజాయ్ చేసిన విద్యార్థులు ఇక మళ్లీ బడిబాట పట్టనున్నారు. నిన్నటివరకు అమ్మమ్మ ఊరు, ఆట స్థలాల్లో సందడి చేసిన పిల్లలంతా.. ఇప్పుడు క్లాస్ రూమ్‌లలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమయ్యారు. సుదీర్ఘ విరామం తర్వాత సోమవారం నుంచి పాఠశాలలు, కాలేజీలు పునఃప్రారంభం అవుతుండడంతో జిల్లావ్యాప్తంగా విద్యాసంస్థల ప్రాంగణాలు మళ్లీ సరికొత్త కోలాహలానికి వేదిక కానున్నాయి. కొత్త క్లాసులకు వెళ్తుండడంతో విద్యార్థుల్లో సరికొత్త ఉత్సాహం కనిపిస్తోంది. గత పది రోజులుగా మార్కెట్లలో విపరీతమైన రద్దీ నెలకొంది. తల్లిదండ్రులతో కలిసి విద్యార్థులు కొత్త పుస్తకాలు, నోట్‌బుక్స్, పెన్నులు, స్కూల్ బ్యాగులు, షూస్, కొత్త యూనిఫామ్స్ కొనుగోలు చేస్తూ బిజీబిజీగా గడిపారు. తమ పిల్లలకు కావాల్సిన వస్తువులను సమకూర్చడంలో తల్లిదండ్రులు నిమగ్నమవడంతో పుస్తకాల దుకాణాలు, స్టేషనరీ షాపులు కస్టమర్లతో కిటకిటలాడాయి. పాఠశాలల ప్రారంభానికి రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలో మొత్తం 489 ప్రభుత్వ పాఠశాలలు, 7 మోడల్ స్కూళ్లు, 13 కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు) ఉన్నాయి. సోమవారం నుంచే క్లాసులు ప్రారంభం కానుండడంతో, ఈ విద్యాసంస్థలన్నింటినీ అధికారులు ముందస్తుగానే సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. తరగతి గదులను శుభ్రం చేయించి, తాగునీరు, విద్యుత్ సరఫరా వంటి కనీస వసతుల్లో ఎలాంటి లోటు లేకుండ్జా చర్యలు తీసుకున్నారు. తొలిరోజే స్వాగతానికి సిద్ధమైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థులకు తొలిరోజే పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేసేందుకు ఉపాధ్యాయ బృందాలు సిద్ధంగా ఉన్నాయి. సుదీర్ఘ సెలవుల తర్వాత పాఠశాలకు వస్తున్న చిన్నారులకు ఘనస్వాగతం పలికేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకున్నారు. మొదటి రోజు పిల్లలపై చదువుల ఒత్తిడి లేకుండా, స్నేహపూర్వక వాతావరణంలో తరగతులు ప్రారంభించేలా ప్రణాళికలు రూపొందించారు. మళ్లీ స్నేహితులను కలుసుకోవచ్చనే ఆనందంలో విద్యార్థులు, తమ పిల్లల భవిష్యత్తు కోసం ఆశగా ఎదురుచూస్తున్న తల్లిదండ్రులతో జిల్లాలో సరికొత్త విద్యా సంవత్సరం సందడిగా షురూ కానుంది.

ప్రజా ప్రభుత్వంపై కేటీఆర్ అసత్య ప్రచారాలు

.. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంపై కేటీఆర్ అసత్యపు ఆరోపణలు చేయడం సమంజసం కాదని అన్నారు. సిరిసిల్ల పై చిత్తశుద్ధి ఉంటే నిజాలు మాట్లాడాలి అని అన్నారు.ప్రజా ప్రభుత్వాన్ని బద్నామ్ చేస్తే ఊరుకోనే ప్రసక్తే లేదు అని మండిపడ్డారు.మార్పు కోరుకున్నరు కాబట్టే కాంగ్రెస్ కూ పట్టం కట్టారని అన్నారు. సిరిసిల్ల ప్రాంతం అభివృద్ధి అయిందని జీవన్ రెడ్డి అనడం విడ్డురం అని అన్నారు.కేటీఆర్ మెప్పు కోసం అసత్యపు మాటలు మాట్లాడడం సిగ్గుచేటు అని తెలిపారు.సెస్ లో ఎన్నో అక్రమాలు జరిగిన పట్టించుకున్న పాపాన పోలేదు అని విమర్శించారు. సెస్ ను ఎన్పీడీసీఎల్ లో కలడం తప్పిదం అనడం సరికాదన్నారు.ప్రజా ధనాన్ని గత బీఆర్ఎస్ పాలకులు ఎలా దోచుకున్నారో అందరికి తెలుసు అని పేర్కొన్నారు.700 కోట్ల రూపాయలతో వేములవాడ ను అభివృద్ధి చేస్తున్న నాయకుడు ఆది శ్రీనివాస్ అని అన్నారు.దోపిడీ దందాలకు పాల్పడి ప్రజా ప్రభుత్వాన్ని బద్నామ్ చేస్తే ప్రజా క్షేతతంలో బిఆర్ఎస్ కుట్రలను ఎండగడతామని హెచ్చరించారు. ఈ సమావేశం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు పరుశురాం,ఆరెపల్లి బాలు,నాయకులు మచ్చ శ్రీనివాస్,గుగ్గిళ శ్రీకాంత్ గౌడ్,భైరినేని రాము, మునిగాల రాజు,గడ్డం మధుకర్,మిరల శ్రీనివాస్,కొత్త రవి,గుగ్గిళ్ల భరత్,పయ్యావుల శ్రీనివాస్,బండి పరుశురాం,చిలుక శ్రీనివాస్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు..

డాగ్ స్క్వాడ్ తో పోలీసుల విస్తృత తనిఖీలు

గంభీరావుపేట, ప్రభాతవార్త



:డాగ్ స్క్వాడ్ తో పోలీసులు గంభీరావుపేట మండల కేంద్రంలో ఆదివారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన మార్కెట్ సముదాయంలోని పలు దుకాణాలు, పాన్ షాపుల లో డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు చేశారు. ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు చేపట్టారు. గుట్కాల తోపాటు మత్తుకు సంబంధించి మాదకద్రవ్యాలు విక్రయిస్తున్నారన్న నేపథ్యంలో డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించారు.

కేటీఆర్ కు ఓటు అడిగే హక్కు లేదు

మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు హమీద్

గంభీరావుపేట, ప్రభాతవార్త



:ప్రకృతి వైపరీత్య మూలంగా గంభీరావుపేట మండలంలో జరిగిన సంఘటనపై బాధితులను పలకరించని సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కేటీఆర్ కు ఈ ప్రాంతంలో ఓటు అడిగే హక్కు లేదని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హమీద్ ఆరోపించారు. ఆదివారము గంభీరావుపేట మండల కేంద్రంలో పార్టీ నాయకుల తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. శుక్రవారం రాత్రి గాలివాన బీభత్సంతో మండలంలో పలు ఇండ్లు కూలిపోతే కనీసము పలకరించని ప్రాంత ఎమ్మెల్యే ఉండి ఎందుకని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా కనీసము గ్రామాలు పర్యటించలేదని ఎద్దేవ చేశారు. ప్రాంత ఎమ్మెల్యేకు పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించడానికి సమయం ఉంది కానీ ప్రకృతి వైపరీత్యాల మూలంగా జరిగిన సంఘటనలకు బాధితులను పరామర్శించే సమయం లేకపోవడం విచారకరణం అన్నారు. మండలంలో జరిగిన గాలి వాన బీభత్సంతో నేలకు ఒరిగిన ఇండ్లను పరిశీలించి బాధితులకు కాంగ్రెస్ పక్షాన సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి తక్షణము భరోసా కల్పించారని అన్నారు. సంఘటన జరిగిన తెల్లవారి నియోజకవర్గ కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే కేటీఆర్ కనీసము గ్రామాలను పరిశీలించి బాధితులను పరామర్శించలేదని విమర్శించారు. కేటీఆర్ కు పార్టీ కార్యకర్తలే కానీ ప్రజలు ముఖ్యం కాదని ఆరోపించారు. మునుముందు నియోజకవర్గంలో ఓట్లు అడిగే నైతిక హక్కు ప్రాంత ఎమ్మెల్యేకు లేదని మండిపడ్డారు. ప్రకృతి వైపరీత్యాలు మూలంగా ఏ సంఘటన జరిగినా ప్రభుత్వము ముందుండి వారికి బాసటగా నిలుస్తుందని అన్నారు. సమావేశంలో మండలానికి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రయివేట్ పాఠశాలల్లో.. అర్హత లేని ఉపాధ్యాయులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో అర్హత లేని ఉపాధ్యాయులచే తరగతులు నడిపిస్తున్నారని ఆరోపణ.విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్నట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.మరోవైపు అవసరమైన విద్యార్హతలు,శిక్షణలేని ఉపాధ్యాయులను నియమించడం వల్ల విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయని విద్యావేత్తలు పేర్కొంటున్నారు.పాఠశాలల భద్రతా ప్రమాణాలు,మౌలిక సదుపాయాలు తప్పనిసరి అయినప్పటికీ కొన్ని యాజమాన్యాలు వాటిని పట్టించుకోవడం లేదని సమాచారం.తక్కువ వేతనాలతో అర్హత లేని సిబ్బందిని నియమించడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.విద్యార్థుల సంఖ్య పెంచుకోవడంపైనే దృష్టి పెట్టి బోధన నాణ్యతను విస్మరిస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం విద్యా ప్రమాణాల పెంపునకు చర్యలు చేపడుతున్న నేపథ్యంలోఅలాంటి పాఠశాలలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.అర్హత లేని ఉపాధ్యాయుల నియామకాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అక్రమాలపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

సిరిసిల్ల వార్త



ముఖం చాటేసిన రుతుపవనాలు.

. ఆందోళనలో రైతులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

నైరుతి రుతుపవనాల పురోగతి మందగించడంతో మండల రైతుల్లో ఆందోళన నెలకొంది.మృగశిర కార్తె ఆరంభమై వారం రోజులైన ఇప్పటికి వర్షాలు లేక రైతన్న దిక్కు తోచని స్థితిలో బిక్కు బిక్కు మంటూ కాలం వెళ్ళదీస్తున్నాడు. మండలములో35 గ్రామాలుండగా దాదాపు అన్ని గ్రామాల ప్రజలు 85 శాతం వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తున్నారు.మొన్నటి వరకు కొనుగోలు కేంద్రాల్లోనే అష్ట కష్టాలు పడ్డ రైతన్న,ఇప్పుడు వరుణుడి కరుణ కోసం ఎదురు చూస్తున్నాడు.ఇప్పటికే ఖరీఫ్ సాగుకు సిద్ధమైన రైతులు వర్షాల కోసం ఎదురుచూస్తుండగా,రుతుపవనాల రాకలో జాప్యం కారణంగా విత్తనాలు,ఎరువుల ఏర్పాట్లు చేసినా,సాగు పనులు ప్రారంభించలేకపోతున్నారు.కనీసం నారుమళ్ళు కూడా సిద్ధం చేయక పోవడముతో రైతులు ఏమి చేయాలో పాలు పోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వర్షాలు ఆలస్యమైతే పంటల సాగు షెడ్యూల్ దెబ్బతినడంతో పాటు దిగుబడులపై ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఎల్‌నినో ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో రుతుపవనాల కదలిక మందగించినట్లు తెలుస్తోంది.గతములో కంటే ఈ యేడు వర్షాలు తక్కువ కురుస్తాయని,వరికీ బదులు ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపాలని అధికారులు కోరుతున్నారు.రైతులు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ జాగ్రత్తగా వ్యవహరించాలని సూచిస్తున్నారు.

గూడెం మూలమలుపు వద్ద హెచ్చరిక బోర్డు ఏర్పాటు

ముస్తాబాద్ ప్రభాత వార్త



:ప్రేరణ స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షులు మెడి సురేష్ ఆధ్వర్యములో ప్రమాదాలకు నిలయంగా మారుతున్న గూడెం మూల మలుపు వద్ద(అతి ప్రమాదకరమైన మలుపు నెమ్మదిగా వెళ్ళండి) అనే బోర్డు ను ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో గ్రామ ఉప సర్పంచ్ దగ్గు భవితనవీన్,మాజీ ఎంపీటీసీ శ్రీధర్,మాజీ ఎంపీటీసీ ఏళ్ళగౌడ్,గంగ మధ్రి శోభన్‌బాబు, మోహన్, వెంకట్, రంజిత్, వెంకటరాజం, దండు దేవయ్య,పాల్గొన్నారు.

ముగిసిన సెలవులు.. ప్రారంభమైన బడులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

వేసవి సెలవులు ముగియడంతో సోమవారం నుంచి మండలములో ఉన్న అన్ని పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి.దాదాపు రెండు నెలల విరామం తర్వాత విద్యార్థులు తిరిగి బడిబాట పట్టనున్నారు. ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇప్పటికే తరగతి గదులు,తాగునీరు, పారిశుద్ధ్య ఏర్పాట్లను పూర్తి చేసుకున్నారు.నూతన విద్యాసంవత్సరానికి అవసరమైన పాఠ్యపుస్తకాలు,యూనిఫాంల పంపిణీకి అధికారులు సంసిద్ధంగా ఉన్నట్లు సమాచారం.విద్యార్థులు మొదటి రోజు నుంచే క్రమం తప్పకుండా హాజరై విద్యాభ్యాసంపై దృష్టి సారించాలని ఉపాధ్యాయులు,విద్యాశాఖ అధికారులు సూచించారు.అయితే సోమవారం అమావాస్య కావడముతో తల్లిదండ్రులు పిల్లలను బడికి పంపే ఆలోచనలో లేనట్లు వినికిడి.సాంకేతిక పరిజ్ఞానముతో దేశం ముందుకెళ్తున్న తల్లిదండ్రులు మాత్రం ఇలాంటి సెంటిమెంట్లు పాటించడం ఏమిటని మరికొందరు వాదిస్తున్నారు.సోమ, మంగళ రెండు దినాలు సెంటిమెంట్ కావడముతో బుధవారం నుండి విద్యార్థులను తల్లిదండ్రులు క్రమము తప్పకుండ బడికి పంపించడానికి సిద్ధమైనట్లు సమాచారం.ఏది ఏమైనా నూతన విద్యా సంవత్సరములో విద్యార్థులకు శుభం కలగాలని మండల వాసులు కోరుకుంటున్నారు

రక్తదానం ప్రాణదానంతో సమానం

-జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఎన్.శ్రీనివాస్

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త:

గాయాలు, ప్రమాదాలు, శస్త్రచికిత్సలు వంటి అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎంతో అవసరమవుతుందని, అందువల్ల రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఎన్.శ్రీనివాస్ అన్నారు.అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా జగిత్యాలప్రభుత్వహాస్పిటల్ బ్లడ్ బ్యాంకులో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి మంచాల కృష్ణ, కోఆర్డినేటర్ సిరిసిల్ల శ్రీనివాస్, సభ్యులు కొమురవెల్లి వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఎన్.శ్రీనివాస్ పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా, జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఎన్.శ్రీనివాస్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ సిరిసిల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జూన్ 14న రక్తదానం ప్రాముఖ్యతను ప్రజల్లో చాటిచెప్పేందుకు అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవాన్ని నిర్వహిస్తారని ఆయన తెలిపారు. మానవ శరీరంలో రక్తం కీలక పాత్ర పోషిస్తుందని, ఇది శరీరానికి అవసరమైన పోషకాలను అందించడంతో పాటు మలినాలను బయటకు పంపడంలో కూడా ముఖ్య



బాధ్యత నిర్వహిస్తుందని వివరించారు.యుక్తవయస్సు నుంచి 60 సంవత్సరాల వయస్సు వరకు ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని సూచించారు. రక్తదానం వల్ల దాత ఆరోగ్యానికి ఎటువంటి హాని కలగదని, అవసరమైన సమయంలో అనేక మంది ప్రాణాలను కాపాడే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలుమార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన రెడ్ క్రాస్ సభ్యులు కొమురవెల్లి వేణుగోపాల్, పెత్తేపు భూమేష్ మరియు రామకృష్ణ, మల్లికార్జున్ తదితరులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఇంకా రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షులు టీ వి సూర్యంతో పాటుగా బ్లడ్ బ్యాంకు సిబ్బంది మరియు 20 మంది రక్త దాతలు పాల్గొని రక్తదానం చేశారు.

మోదీ 12 ఏళ్ల సుపరిపాలనకు గుర్తుగా స్వచ్ఛ పాఠశాల

కార్యక్రమం నిర్వహించిన భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎసిస్ రాజు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12 ఏళ్ల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని 22 వార్డులోనీ పి ఎమ్ శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలికల)లో "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఇందులో భాగంగా చెత్తని ఉడ్చి , పిచ్చి మొక్కలు తొలగించి గచ్చు నీ కడిగి తరగతి గదులను శుభ్రపరిచారు. స్వచ్ఛత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని, పరిశుభ్రమైన పాఠశాలలు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పునాది అని కౌన్సిలర్ అరవ లక్ష్మి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలను రక్షించుకునే భాద్యతలు మన పైనే ఉంది అని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుంది అని ఎక్కువ మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని నాయకులు పిలుపునిచ్చారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన స్వచ్ఛ భారత్ అభియాన్ దేశవ్యాప్తంగా పరిశుభ్రతపై విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందని, ఆ స్ఫూర్తితోనే ఈ కార్యక్రమాన్ని



నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే పరిశుభ్రతను అలవర్చుకుంటే భవిష్యత్తులో సమాజం మరింత ఆరోగ్యవంతంగా, అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో భారత్ సురక్ష సమితి సభ్యులు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు, కౌన్సిలర్ అరవ లక్ష్మి , చిట్ల గంగాధర్, వేముల దేవరజం, బొందుకురి శ్రీనివాస్, వీరన్న, కొత్తకొండ బాలన్న ఇల్లెందులో పురుషోత్తం, శ్రీనివాస్, రాజు , గంగారాం తదితరులు పాల్గొన్నారు

చేసే అభివృద్ధి పనులే ప్రశ్నించే వారికి జవాబు

-రాజకీయాలు మీ వంతు..
నియోజకవర్గ అభివృద్ధి నా వంతు
-ఎమ్మెల్యే సంజయ్ కుమార్

"బీర్‌పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగురు గ్రామంలో 1 కోటి 80 లక్షల రూపాయల భారీ నిధులతో చేపడుతున్న తుంగురు గ్రామ శాఖ సముద్రం రోడ్డు నుండి దొంతాపూర్ రోడ్డు వరకు నిర్మిస్తున్న రోడ్డు, కల్వర్టు పనులను ఆయన ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ప్రతిపక్షాలు చేసే వృథా విమర్శలకు మేము చేసే అభివృద్ధి పనులే నిఖార్సైన సమాధానం" అని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నిర్మాణ నాణ్యతను తనిఖీ చేసిన ఎమ్మెల్యే, పనుల ప్రగతిపై అధికారులకు, కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రైతాంగానికి, ప్రజలకు రవాణా సౌకర్యం త్వరగా అందుబాటులోకి తెచ్చేలా పనులను అత్యంత వేగంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆదేశించారు. జగిత్యాల నియోజకవర్గ రూపురేఖలను మార్చేందుకు, నిరంతరం అభివృద్ధి పథంలో నడిపేందుకు తాము శ్రమిస్తున్నామని పేర్కొన్నారు."రాజకీయాలు మీ వంతు.. నియోజకవర్గ అభివృద్ధి నా వంతు అంటూ"విమర్శించే నోళ్లకు.. తను చేసే అభివృద్ధి పనులే గట్టి సమాధానం ఎమ్మెల్యే కౌంటర్ ఇస్తూ పదవులు ముఖ్యం కాదు.. ప్రజల అభివృద్ధే నా ధ్యేయం అంటూ తుంగురు పనుల పరిశీలనలో ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. దీనితో పాటు బీర్పూర్ మండలంలో మరిన్ని అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నామని నియోజకవర్గంలో రోడ్ల అనుసంధానానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి జగిత్యాల నియోజకవర్గానికి అత్యధిక సంఖ్యలో రోడ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు. ఇందులో భాగంగానే ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ పరిధిలోని పలు రోడ్ల రెన్యువల్ (పునరుద్ధరణ) పనులు మంజూరయ్యాయని.. త్వరలోనే వీటికి సంబంధించిన పనులు కూడా ప్రారంభం కానున్నాయని హర్షం వ్యక్తం చేశారు.కొల్వాయి చిన్న కొల్వాయి రోడ్డు,సారంగాపూర్ నుండి బీర్‌పూర్ ఫూట్ రోడ్డు,కమ్ముకూరుమంగేళ రోడ్లకు సంబంధించిన పనులు ప్రారంభమవుతాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీబీ జిల్లా డైరెక్టర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, తుంగురు గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రావు ,స్థానిక నాయకులు బుచ్చన్న, తిరుపతి, శ్రీనివాస్, రాయమల్లు, లక్ష్మీ నరసింగరావు (బంటి), లక్ష్మీ రాజం, నరేష్ రావు, మ్యాద మల్లేశంలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



అన్నదానం చేయడం అభినందనీయం

-కౌన్సిలర్ ములస్తం లావణ్య మహేష్

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



అమావాస్య అన్నపూర్ణ మాత సేవ సమితి ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయమని కౌన్సిలర్ ములస్తం లావణ్య మహేష్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలోని బీట్ బజార్ చౌరస్తా వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె చేతుల మీదుగా సుమారు 200 మందికి పైగా భక్తులకు, పేదలకు అన్న ప్రసాద వితరణ చేశారు. నిరుపేదల ఆకలి తీర్చడం కోసం ప్రతి నెల అమావాస్య నాడు ఈ విధమైన సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయమని ఆమె కొనియాడారు.ఈ కార్యక్రమంలో సేవ సమితి నిర్వాహకులు అనంతుల సతీష్ కుమార్, హరీష్, వారి మిత్ర బృందం మరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర స్థాయి 2వ ర్యాంకు సాధించిన జగిత్యాల నవ్య జూనియర్ కళాశాల విద్యార్థినిని అభినందించిన ఎమ్మెల్యే

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



నవ్య బాలికల జూనియర్ కళాశాల జగిత్యాల విద్యార్థిని ఇటీవల నిర్వహించిన ఇంటర్ ఇంప్రూవ్మెంట్ ఫలితాలలోఎంపిసి ఫస్ట్ ఇయర్‌లో విభాగం లో ఎర్రోజు కీర్తన 468/470 మార్కులతో స్టేట్ 2వ ర్యాంక్ సాధించగా జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారిని మర్యాద పూర్వకంగా కలవగా శుభాకాంక్షలు తెలిపి అభినందించిన ఎమ్మెల్యే, భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ర్యాంకులు సాధించి,ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నలంద కాలేజీ కరస్పాండెంట్ నరేష్ ప్రిన్సిపాల్ ఈశ్వర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆపి,రోటరీ క్లబ్ ఆధ్వర్యంలోఉచిత కంటి ఆపరేషన్లు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల పావని కంటి ఆసుపత్రి, ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యం లో జగిత్యాల నియోజకవర్గ మరియు పరిసర ప్రాంతాలకు చెందిన 18మంది నిరుపేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసి,ఉచిత మందులు,కంటి అద్దాలు పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం,మాజీ ఏఎంసి చైర్మెన్ నక్కల రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచులు శేఖర్ గౌడ్,రవీందర్ రావు,కౌన్సిలర్ లు కూతురు శేఖర్,కూతురు రాజేష్,సర్పంచ్ జమున రాజేందర్,శ్రీరామ్ బిక్షపతి,మాజీ ఎంపిటిసి భూపెల్లి శ్రీనివాస్, కాశీ రావు,మచ్చ శేఖర్,నలంద కాలేజీ కరస్పాండెంట్ నరేష్,ప్రిన్సిపాల్ ఈశ్వర్,బెజ్జంకి లక్ష్మణ్,శ్రీధర్, యవుసం గంగాధర్,రాజుఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ఉద్యమ కారుల సమావేశాన్ని విజయవంతం చేయండి

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండల కేంద్రంలో ఆదివారం రోజున హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి పిలుపు మేరకు మండల జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిగురుమామిడి మండల జేఏసీ చైర్మన్ సింగిరెడ్డి మోహన్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో నాటి తెలంగాణ సాధన పోరాటం లో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నా,కేసులు నమోదు కాబడిన, కేసులు నమోదై జైల్లో ఉన్నా, బైండోవర్ అయినా, ఉద్యమ కాలం లో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యమానికి ఊతమందించిన వారిని గుర్తించడం కోసం ఈ నెల 18వ తేదీ గురువారం రోజున చిగురుమామిడి మండల కేంద్రంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తీర్మానం చేయడం జరిగింది. 18వ తేదీన నిర్వహించే కార్యక్రమంలో మండలంలోని 17 గ్రామాలకు చెందిన తెలంగాణ ఉద్యమ కారులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జేఏసీ చైర్మన్ సింగిరెడ్డి



మోహన్ రెడ్డి, కోకన్వీనర్ చీకోటి రమణయ్య, జేఏసీ కోఆర్డినేటర్లు రామోజీ కృష్ణమాచారి, పత్తెం రమేష్, ఎండీ సర్వర్ పాషా, చింతపూల ఆంజనేయులు, గూడెం లక్ష్మి , బుర్ర పర్శరాములు, మాధవరెడ్డి, సమ్మిరెడ్డి, నిలిగొండ దశరథం, కక్కెర్ల కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు తొలగింపు

-దుండగులపై చర్యలు తీసుకోవాలి

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ మండలంలోని పచ్చునూర్ గ్రామ దూసోళ్ల కుంట సర్వే నంబర్ 737 ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు ఈనెల 12న, తేదీన సర్వే చేపట్టి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేసినప్పటికీ రెవెన్యూ అధికారుల ఆదేశాలను లెక్కచేయకుండా గ్రామానికి చెందిన కొందరు దుండగులు, కబ్జాదారులు బోర్డులను తొలగించారని యాదవనగర్ ప్రజలు ఆదివారం ఆరోపిస్తున్నారు. పచ్చునూర్ గ్రామ యాదవ్ నగర్ ప్రజల స్మశాన వాటిక కోసం సర్వే నంబర్ 737 దోసోళ్ల కుంట భూమిని ప్రభుత్వం ఏర్పాటు



చేసినప్పటికీ, గ్రామానికి చెందిన కొందరు అధికార బలంతో, కబ్జా చేస్తున్నారని మే 11న జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో యాదవ్ నగర గ్రామస్తులు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. జిల్లా అధికారి ఆదేశాల మేరకు ఈనెల 12న మండల రెవెన్యూ అధికారులు దూసలకుంటను సర్వే చేపట్టి, అక్రమంగా ప్రభుత్వ భూమిని కబ్జా చేయవద్దని, కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ బోర్డులను ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన రెండు రోజుల్లోనే రెవెన్యూ అధికారుల ఆదేశాలు లెక్కచేయకుండా గ్రామానికి చెందిన కొందరు దుండగులు, కబ్జాదారులు తొలగించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని, బోర్డులు తొలగించిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ప్రాజెక్ట్‌లపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు అవగాహన ఉందా

- బిఆర్ఎస్ వేములవాడ ఇన్‌ఛార్జి

చల్మెడ లక్ష్మినర్సింహా రావు

వేములవాడ, ప్రభాతవార్త:



ప్రాజెక్ట్‌ల అంశంపై ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు అసలు అవగాహన ఉందా అని బిఆర్ఎస్ వేములవాడ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినర్సింహా రావు ప్రశ్నించారు. వేములవాడలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తీరుపై ధ్వజమెత్తారు. తాము నిర్వహించిన బిఆర్ఎస్ కార్యకర్తల సమ్మేళనం విజయవంతం అయ్యిందని, భారీ సంఖ్యలో హాజరైన కార్యకర్తలను చూసి కాంగ్రెస్ నాయకులకు భయం పుట్టిందన్నారు. తాము మీటింగ్ ముగించిన కొన్ని గంటలకే ఎమ్మెల్యే ప్రెస్‌మీట్ పెట్టి విమర్శలు చేయడం మొదలు పెట్టారని, కాస్త అవగాహనతో మాట్లాడితే బాగుండేదని హితవు పలికారు. తెలంగాణలో ప్రాజెక్ట్‌లకు జీవం పోసి, వాటిని పూర్తి చేసింది ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. కలికోట సూరమ్మ ప్రాజెక్ట్‌లో 6 మోటార్లు ఉన్న చుక్క నీరు పోవడం లేదని, మసిపూసి మారేడు కాయ చేయాలన్న తపనతో ఎమ్మెల్యే రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా మేడిగడ్డ రాజకీయం బంద్ చేసి, ప్రజలకు మేలు చేయాలని, నిన్నటి సమ్మేళనంలో జీవన్ రెడ్డి చెప్పిన ప్రతి మాట వాస్తవమని, వీలైతే మరోసారి పరిశీలించుకోవాలని సూచించారు. వేములవాడ అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోనే జరుగుతోందని ప్రగల్భాలు పలుకుతున్నారని, కానీ బిఆర్ఎస్ హయాంలోనే నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేశామని గుర్తు చేశారు. వేములవాడ రాజన్న గుడిని చెడగొడుతున్న ఘనత ఆది శ్రీనివాస్‌కే దక్కుతుందని, ఒక్కసారి యాదాద్రి వెళ్లి అక్కడ ఎలా నిర్మాణంలో చేశామో చూసి రావాలన్నారు. బద్ధి పోచమ్మ ఆలయ అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి, బాధితులకు న్యాయం చేసి పనులు ప్రారంభిస్తే ఇప్పటికీ ఆ పనులు అక్కడే ఆగిపోయాయయని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరకు గ్యారెంటీల్లో యువ వికాసం ఏమైందని, రైతు భరోసా కింద రూ.14వేలు ఇస్తామని, కౌలుదారులకు కూడా ఇస్తామని చెప్పి ఇప్పుడు పక్కన పెట్టారని విమర్శించారు. ప్రభుత్వం తన అసమర్థతను దాచుకోవడానికి చూస్తోందని ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. 114 డబుల్ బెడ్ రూం ఇండ్ల పనులు ముమ్మరంగా ప్రారంభించామని చెప్పి, ఇప్పుడు వాటిని నిలిపివేశారని, ఎమ్మెల్యే సొంత గ్రామంలో 30 పడకల ఆసుపత్రి ఎందుకు ప్రారంభం కాలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. కంటెంట్ లేకుండా కెసిఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్న ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి రావాలని తాము కూడా కోరుకుంటున్నామని, కానీ అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, సీనియర్ నాయకులు కందుల క్రాంతి కుమార్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, కొండ కనకయ్య, నీలం శేఖర్, అంజద్ పాషా, మంత సందీప్, సుంకపాక రాజు, వెంకట్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి తదితరులున్నారు.

కరీంనగర్ వార్త

అలుగునూర్‌లో ఘనంగా పోచమ్మ బోనాలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



కరీంనగర్ కార్పొరేషన్ లోని 8 వ డివిజన్ అలుగునూర్ లో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా జరిగాయి. మహిళలందరూ రోజంతా ఉపవాస దీక్షతో నెత్తిన బోనం ఎత్తుకొని డప్పు చప్పుళ్లతో శివ సత్తుల పూనకాలతో ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మ వారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం అధ్యక్షులు కంది లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు చల్లంగా ఉండేలా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. రెండేళ్లకోసారి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అలాగే పోచమ్మ ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కృషి చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు కంది లక్ష్మీనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు జాప రాఘవరెడ్డి, ఎర్రము అనంత రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుడిపాటి లక్ష్మారెడ్డి, సహాయ కార్యదర్శి మామిడి సత్యనారాయణ రెడ్డి, కోశాధికారి జాప లక్ష్మారెడ్డి, గౌరవ అధ్యక్షుడు కంది రామచంద్రారెడ్డి, ముఖ్య సలహాదారులు జాప వెంకట మల్లారెడ్డి, పాకాల మల్లారెడ్డి, కంది రాంరెడ్డి, కార్యవర్గ సభ్యులు జాప రవీందర్ రెడ్డి, కంది రవీందర్ రెడ్డి, జాప నాగరాజు, కంది శ్యాంసుందర్ రెడ్డి, సింగిరెడ్డి లక్ష్మారెడ్డి, గోపు సురేందర్ రెడ్డి, సింగిరెడ్డి స్వామి రెడ్డి, గోపు మల్లారెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణకాలనీ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడిగా సిరికొండ వెంకట్రావు

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



రామకృష్ణకాలనీలోని పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడిగా సిరికొండ వెంకట్రావు ను వరుసగా 9వ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు సిరికొండ వెంకట్రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘ అభివృద్ధి కార్యక్రమాలు, వార్షిక నివేదిక, ఆడిట్ నివేదిక, ఆర్థిక వ్యవహారాలు ఇతర ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా చర్చించారు.అలాగే సంఘానికి అత్యధికంగా పాలు పోసిన సభ్యులను గుర్తించి, వారి సేవలను అభినందిస్తూ ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం సభ్యుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది.సమావేశానికి హాజరైన సభ్యులు సంఘ అభివృద్ధికి సంబంధించిన పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా తనను మరోసారి ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్న సభ్యులందరికీ, అలాగే సమావేశానికి హాజరై విలువైన సూచనలు చేసిన సభ్యులకు సిరికొండ వెంకట్రావు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.సంఘ అభివృద్ధికి మరింత కృషి చేస్తూ, సభ్యుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని, తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

పేదలకు సేవ చేయడమే ఆయన ఆకాంక్ష

నిస్వార్థ సేవకు నిలువెత్తు నిదర్శనం ఆలయ ఫౌండేషన్.....
ఆపదలో ఉన్నవారికి అండగా ఆలయ ఫౌండేషన్.....
కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ సెక్రటరీ పరికిపండ్ల నరహరి(ఐఏఎస్)...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:



ఉన్నత హోదాలో ఉన్న క్షేత్రస్థాయి మూలాలను మరివిపోరు కొందరు. అలాంటి కోవకు చెందిన వారే ఈ అధికారి. దశాబ్దన్నర కాలంగా పేదలకు సేవలందిస్తూ తరిస్తున్నారు ఆ ఉన్నత అధికారి. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి కి చెందిన పరికిపండ్ల నరహరి 2001లో ఐఏఎస్ గా ఎంపికై మొన్నటి వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం భూపాల్ లో ప్రిన్సిపల్ సెక్రటరీగా విధులు నిర్వహించి ఇటీవల బదిలీ అయ్యారు. ప్రస్తుతం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నారు. పేదరికం జయించి ఐఏఎస్ అధికారిగా ఎదిగిన పరికిపండ్ల నరహరి జీవితం స్ఫూర్తిదాయకం. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని తన కష్టంతో ఉన్నత స్థానాన్ని అందుకున్న ఆయన సేవా భావంతో సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. చిన్ననాటి నుండి పేదరికం కష్టాలు అనుభవించిన ఆయన సమ్మాజలోని పేదలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగారు. ఆ లక్ష్యంతో 2013లో ఆలయ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించి పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి వాలంటీర్ల నియమించుకున్నారు. గ్రామాల్లో ఆయన అందిస్తున్న సేవలపై వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం...

ఆయన స్వగ్రామం పెద్దపెల్లి జిల్లా పాలకుర్తి. తండ్రి పరికిపండ్ల సత్యనారాయణ పేరు మీద 2023 ఏప్రిల్ 10న శంకర్ ఐ విజన్ కంటి ఆసుపత్రి భవనాన్ని నిర్మించారు. ఇక్కడికి వచ్చే వారికి ఉచిత కంటి పరీక్షలు చేస్తున్నారు. అవసరమైన వారికి హైదరాబాదుకు పంపించి శస్త్ర చికిత్సలు జరిపిస్తున్నారు. సందర్భాలను బట్టి పేదలకు ఆర్థిక సహాయం చేస్తున్నారు. కాలు లేని వారికి జైపూర్ నుంచి కృత్రిమ కాళ్ళను తెప్పించి అమరుస్తున్నారు. గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తున్నారు. దివ్యాంగులకు ఉచితంగా ట్రై సైకిల్లు అందిస్తున్నారు. పలు విద్యాసంస్థల్లో విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహిస్తున్నారు.

చిన్ననాటి నుండి కష్టాలను చూశా...
..కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి (ఐఏఎస్)...

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా దశాబ్దంన్నర కాలంగా పేదలకు సేవలు అందిస్తున్న. చదువుకునే సమయంలో ట్యూషన్లు చెప్పి వచ్చే డబ్బులు ఖర్చులకు వినియోగించుకుని కొన్నిసార్లు టైలరింగ్ చేస్తూ నాన్నకు సహకరించేవాడినని తెలిపారు. ఇప్పుడు ఈ హోదాకు చేరుకున్నానని అన్నారు. సివిల్ సర్వీసెస్ సాధించాలంటే పేద ధనిక తారతమ్యం లేదని లక్ష్యం కృషి పట్టుదల ఉంటే సరిపోతుందని తెలిపారు. చిన్నప్పటి నుంచి పేదల కష్టాలు దగ్గర నుంచి చూశానని వారి కష్టాలను కొంతైనా తీర్చాలని 2013లో ఆలయ ఫౌండేషన్ సంస్థను స్థాపించి వాలంటీర్ల ద్వారా సేవలు కొనసాగిస్తున్నామని తెలిపారు.

ఆలయ ఫౌండేషన్ కు మార్గదర్శి నరహరి (ఐఏఎస్).....
ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణ సాగర్...



ఆలయ ఫౌండేషన్ కు మార్గదర్శి పరికిపండ్ల నరహరి (ఐఏఎస్). ఆయనకు ఉన్న సేవాభావం వల్లే ఈ స్థాయిలో వేలాది మంది జీవితాల్లో మార్పు తీసుకురాగలిగ్గా. కృత్రిమ కాళ్లు కంటి శస్త్ర చికిత్సలు పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం ్నవంటి కార్యక్రమాలు ఆయన ఆలోచనల ఫలితమే. భవిష్యత్తులో ఇంకా ఎక్కువమందికి సేవలు అందించాలనేదే ఆలయ పౌండేషన్ లక్ష్యం...



కృత్రిమ కాలుతో కష్టాలు తీరాయి...
రాపర్తి మొగిలికొత్తపల్లి...

నేను ఒక ప్రమాదంలో కాలును కోల్పోయి చాలా కష్టాలు అనుభవించాను బయటికి వెళ్లడం పనిచేయడం చాలా కష్టంగా ఉండేది. ఆలయ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా కృత్రిమ కాలు పొందిన తరువాత నా జీవితం పూర్తిగా మారిపోయింది. ఇప్పుడు నేను స్వయంగా నడవగలుగుతున్నాను. పనులు సక్రమంగా చేసుకోగలుగుతున్నాను. నరహరి సారుకు రుణపడి ఉంటాను...

సారుకు రుణపడి ఉంటా...
బింగి పద్మ,కృష్ణ కాలనీ,



జమ్మికుంట...ఒక ప్రమాదంలో కాలును కోల్పోయాను. తెలిసిన వ్యక్తుల ద్వారా ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణ సాగర్ ను సంప్రదించాను. నరహరి సారు సహకారంతో కృత్రిమ కాలు అమర్చారు. ప్రస్తుతం ఇతరులపై ఆధారపడకుండా స్వతహాగా జీవిస్తున్నాను. సార్ దయవల్లే నేను పనులు చేసుకోగలుగుతున్నాను. నరహరి సారుకు రుణపడి ఉంటాను.

మిత్రుడికి లక్ష అప్పన్న హస్తం

జమ్మికుంట,హుజూరాబాద్, ప్రభాతవార్త : కుటుంబం కంటే ప్రేమగా, ఆప్యాయంగా ఉండే వ్యక్తి స్నేహితుడు అటువంటి స్నేహితుడు భువిలో లేడు అన్న విషయాన్ని ఏ మిత్రుడు ఉహించుకోలేరు. కానీ స్నేహితుడు మృతి చెందాడు అంటే ఎంత బాధ ఉంటుంది అనేది ఎవరు గ్రహించలేరు. ఆ మిత్రుడు మృతి చెందిన వాడి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటారు. అక్షరాల ఇక్క డ అదే జరిగింది. ఆదివారం హుజూరాబాద్ నియోజవర్గం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని గుండా సురేందర్ ఇటీవలే గుండె పోటుతో వడ దెబ్బకు గురై మృతి చెందాడు. బాల్యమిత్రుడు దూరమైన సురేందర్ కుటుంబాన్ని ఆదుకునేందుకు జమ్మికుంట జెడ్పి ఉన్నత పాఠశాల (1983 84) పదవ తరగతి బ్యాచ్ ఆయనతో కలిసి విద్యాభ్యాసం చేసిన మిత్రులు రూ. 1 లక్ష తమ వంతు చేయూతగా ఈరోజు మిత్రుడి కుటుంబా నికి అందజేశారు. మృతి చెందిన మిత్రుడు సురేందర్ కూతురు పేరిట ఫిక్స్ డ్ డిపాజిట్ చేయడం జరిగింది. కష్టసుఖాల్లో పాలు పంచు కుంటూ మనమంతా స్నేహమేరా జీవితం అనే నానుడికి పూర్తిగా ఐక్యతతో ముందుకు సాగుతామని మృతుడి కుటుంబానికి అండగా ఉంటా మని మిత్రులు భరోసా ఇచ్చారు. లక్ష రూపాయల చెక్కును అందజేసిన వారిలో పాల్గొన్న బాల్య మిత్రుల సేవాసమితి మిత్ర బృందం.. మంద వెంకట్ రెడ్డి, కనుమల్ల గణపతి, ఆర్. సంపత్ కుమార్, పెంచలయ్య, కొక్కుల రాజేందర్, డి. రాజేందర్, సాంబయ్య, సమ్మయ్య, గుడిమల్ల బలరాం, ఎ.సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



చల్లూరు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఉప వైద్యాధికారి.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఉప ఆరోగ్య వైద్యాధికారి ప్రభుదాస్ అది వారం సందర్శించారు. ఈ సందర్భంగా ల్యాబ్ టెక్నిషియన్ చిన్న బాబు రక్త నమూనాలు జిల్లా కేంద్రానికి పంపకుండా ఉంటున్నాడని ఆరోపణల పై విచారణ జరిపారు.

పట్టుపురుగుల షెడ్డులో అగ్ని ప్రమాదం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ మండలంలోని తుమ్మనపల్లి గ్రామంలో గోపగోని ప్రవీణ్ అనే రైతుకు చెందిన పట్టు పురుగుల షెడ్డు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించి దగ్ధ మైందని గ్రామస్తులు తెలిపారు. వివరాల ప్రకారం ప్రవీణ్ కు చెందిన షెడ్డులో ఆదివారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించి పట్టు పురుగుల షెడ్డు పూర్తిగా దగ్ధం కాగా అందులో ఉన్న చంద్రికలు, తడకలు, ట్రేలు, స్ప్రింగ్లార్లు, పైపులు, హీటర్లు, కూలర్, మల్బర్ కట్ చేసే యంత్రాలు పూర్తిగా దగ్ధమయ్యాయని, మొత్తం లక్ష రూపాయల వరకు నష్టం వాటినట్లు తెలిపారు.



ఉపాధ్యాయుడు చిటికెన వేణుకు పద్మ రత్న అవార్డు

ఇల్కలందకుంట, ప్రభాతవార్త :



జిల్లాలో పద్మశాలి ఏసి ఫంక్షన్ హాల్ లో కరీంనగర్ జిల్లా పద్మశాలి ప్రొఫెషనల్ అండ్ ఆఫీషియల్స్ అసోసియేషన్ (పోప) ఆధ్వర్యంలో నిర్వహించినటు వంటి జిల్లా పద్మశాలి విద్యార్థుల ప్రతిభ అవార్డులు, ఉపాధ్యాయుల పద్మ రత్న అవార్డుల ప్రధానోత్సవం జిల్లా పద్మశాలి అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షులు పోలు సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా పద్మశాలి సీనియర్ నాయకులు మెతుకు సత్యం, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు మామిడాల సురేందర్ ఆధ్వర్యంలో పద్మ రత్న అవార్డులను ప్రధానం చేసారు. ఈ సందర్భంలో చిటికెన వేణు ఇల్లంతకుంట పద్మశాలి ప్రొఫెషనల్ మరియు అఫీషియల్స్ అసోసియేషన్ ఇల్లందకుంట అధ్యక్షుడు మరియు స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంటలో పనిచేస్తున్నటువంటి చిటికెన వేణుకు పద్మ రత్న అవార్డును ఉద్యోగంలో చేసిన సేవలకు గాను మరియు పద్మశాలి అఫీషియల్ సెండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జమ్మికుంట ఇల్లంతకుంట మండలాలలో అంకితభావంతో చేసినటువంటి సేవలకు గాను వీరికి పద్మ రత్న అవార్డు, మేమెంటో, సర్టిఫికెట్, శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల పోప అధ్యక్షుడు బండి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, వీణవంక మండల పోప అధ్యక్షులు యు. రాజయ్య, దూరం రాజ మల్లయ్య, జిల్లా నాయకులు రామకృష్ణ, కేదారేశ్వర్, జమ్మికుంట మాజీ మండల విద్యాధికారి తాటిపాముల భావన ఋషి, శ్రీరాంపూర్ మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్, హుజూరాబాద్ మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్, ఇల్లందకుంట మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, తదితరులు పాల్గొని అభినందించారు.

మోదీ స్ఫూర్తితో స్వచ్ఛ పాఠశాలలు

ఉర్దూ మీడియం పాఠశాలను శుభ్రం చేసిన బిజెపి నాయకులు

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు జమ్మికుంట పట్టణ మైనారిటీ మోర్చ అధ్యక్షులు యండి నసీరుద్దీన్ ఆధ్వర్యంలో ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాలలను ఆదివారం స్థానిక బిజెపి నాయకులతో కలిసి స్కూల్ ముందు చెత్త, క్లాస్ రూమ్ లను ఊడ్చి, నీటితో శుభ్రం చేశారు. ఈసందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జమ్మికుంట పట్టణ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎండి నసీరుద్దీన్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ పరిధిలోని ఉర్దూ మీడియం పాఠశాలను చెత్త చెదారం తొలగించి, క్లాస్ రూమ్ లను నీటితో కడిగి పరిశుభ్ర వాతావరణంలో పిల్లలు చదువుకునేందుకు ఈకార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, జీడి మల్లేష్, టంగుటూరి రాజ్ కుమార్, కైలాసకొటి గణేష్, అప్పం మదు, అడువాల శ్రీధర్, కొమ్ము ఆశోక్, స్వరూప, కొండ్లె నగేష్, గంగాభవాని, పల్లపు రవి, ముకుంద సుధాకర్, సంతోష్, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య చైతన్యమే లక్ష్యంగా వాకర్స్ అసోసియేషన్ కొత్త కార్యవర్గం

-సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చొప్పరి సుమన్,
ప్రధాన కార్యదర్శిగా నిట్టూరి శ్రీనివాస్, .. కోశాధికారిగా కామని శ్రీకాంత్..
-ఆరోగ్యకర జీవనశైలికి వాకింగ్ అలవాటు చేసుకోవాలని పిలుపు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు ఘనంగా నిర్వహించారు. ప్రతిరోజూ వాకింగ్ ద్వారా ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందిస్తున్న అసోసియేషన్ సభ్యుల ఏకగ్రీవ నిర్ణయంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల్లో యూనివర్సిటీ అథ్లెటిక్స్ క్రీడాకారుడు చొప్పరి సుమన్ అధ్యక్షుడిగా, నిట్టూరి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా, కామని శ్రీకాంత్ కోశాధికారిగా ఎన్నికయ్యారు. అలాగే అమిరిశెట్టి రాజలింగం గౌరవ అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. అనంతరం జాతీయ గీతాలాపన మధ్య నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, ఆధునిక జీవనశైలిలో ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు, ప్రతి ఒక్కరిని నిత్య వ్యాయామం వైపు ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని తెలిపారు.రోజువారీ జీవితంలో కొంత సమయాన్ని వాకింగ్‌కు కేటాయించడం ద్వారా శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండవచ్చని వారు వివరించారు. క్రమం తప్పకుండా నడక అలవాటు చేసుకోవడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు, మధుమేహం, రక్తపోటు, ఊబకాయం వంటి అనేక అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చని చెప్పారు. ఉదయాన్నే స్వచ్ఛమైన వాతావరణంలో నడవడం వల్ల శరీరానికి తగిన ఆక్సిజన్ అందడంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు.వాకింగ్ అనేది ఖర్చులేని ఉత్తమ వ్యాయామమని, చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ తమ దినచర్యలో నడకకు స్థానం కల్పించుకోవాలని సూచించారు. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, వాకథాన్‌లు, ఆరోగ్య శిబిరాలు, ఫిట్‌నెస్ కార్యక్రమాలు నిర్వహించి మరింత మందిని వాకింగ్ వైపు ఆకర్షించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.అనంతరం అసోసియేషన్ సభ్యులు నూతన కార్యవర్గాన్ని పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కొత్త కార్యవర్గం బాధ్యతలు స్వీకరించడంతో సభ్యుల్లో నూతన ఉత్సాహం నెలకొంది.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, యువకులు, సీనియర్ క్రీడాకారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

సింగరేణి కార్మికులతో మమేకమయ్యేందుకే బాయిబాట

తెలంగాణ రక్షణ సేన (టీ ఆర్ ఎస్) పార్టీ
పెద్దపల్లి జిల్లా ఇంఛార్జీ సంతోష్ కొమరయ్య యాదవ్
బాయిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



సింగరేణి కార్మికులతో మమేకమయ్యేందుకే బాయిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రక్షణ సేన (టీ ఆర్ ఎస్) పార్టీ పెద్దపల్లి జిల్లా ఇంఛార్జీ సంతోష్ కొమరయ్య యాదవ్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రక్షణ సేన (టీఆరఎస్) ఆధ్వర్యంలో బాయిబాట కార్యక్రమంలో భాగంగా ఈనెల 17, 19 తేదీల్లో జిల్లాలో కల్వకుంట్ల కవిత పర్యటించనున్నారని, అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికులతో మమేకమయ్యేందుకు సింగరేణి భూగర్భ, ఓపెన్‌కాస్ట్ గనుల వద్దకు వెళ్లి కార్మికులతో కవిత నేరుగా సమావేశమై వారి సమస్యలను తెలుసుకుంటారని తెలిపారు. అందులో భాగంగా ఈనెల 17న గోదావరిఖనిలో పర్యటిస్తారని వివరించారు. అనంతరం 18న కరీంనగర్‌లో పర్యటించినంతరం, 19న తిరిగి మంథని, పెద్దపల్లి, భూపాలపల్లి తదితర ప్రాంతాల్లో పర్యటిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో జెండా పండుగలను నిర్వహిస్తామన్నారు. పార్టీ ప్రకటించిన పాంచజన్యంలో ప్రకటించిన పథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటారని తెలిపారు. పెద్దఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర పరిశీలకులు పడాల మనోజ్‌గౌడ్, హెచ్ ఎం ఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎల్.వెంకట్, మంథని నియోజకవర్గ ఇంఛార్జీ బొల్లం బుమేష్, నాయకులు బొంకురి సుభాష్, కల్వల తిరుపతి, సీ హెచ్ హనుమాండ్లు, వి వంశీ, నాగరాజు, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలపై దాడులు, దౌర్జన్యాలు పెరుగుతున్నాయి

- ప్రభుత్వ ఉద్యోగుల భద్రతకు భంగం కలిగిస్తే ఉపేక్షించ రాదు
-ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం
జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపెల్లి బాపయ్య



పెద్దపల్లి, ప్రభాతవార్త:

జిల్లాలో గత కొంతకాలంగా ఎస్సీ, ఎస్టీలపై దాడులు, దౌర్జన్యాలు పెరుగుతున్నాయని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపెల్లి బాపయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల భద్రతకు భంగం కలిగిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. జూలపల్లి మండలం తొగర్రాయి గ్రామ పంచాయతీ కార్యదర్శి, దళిత ఉద్యోగి అనంతుల లచ్చయ్యపై జరిగిన దాడిని తీవ్రంగా నిరసించారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. అనంతరం మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగిపై దాడికి పాల్పడిన బిజెపి జూలపల్లి మండల అధ్యక్షుడు కొప్పుల మహేష్‌ను వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగి తన విధులు నిర్వహిస్తున్న సమయంలో అడ్డుకోవడమే కాకుండా దాడి చేయడం అత్యంత దుర్మార్గమన్నారు. ప్రజాప్రతినిధి హోదాలో ఉన్న వ్యక్తి చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అణగారిన వర్గాల రక్షణకు ఉద్దేశించిన ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాలను కచ్చితంగా అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం విఫలమవుతుందని ఆరోపించారు. బాధ్యులపై వెంటనే కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలన్నారు. బాధితుడికి పూర్తి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని, నిందితుడిని చట్టపరంగా శిక్షించే వరకు వెనక్కి తగ్గబోమని నాయకులు హెచ్చరించారు. ఈ ఘటనపై ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి బాధితుడికి రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపెల్లి బాపయ్య, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు పాటకుల మహేష్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపెల్లి అశోక్, సీనియర్ నాయకులు బోపెల్లి మమేష్, దొడ్డిబాపు, ఎరవెల్లి సురేందర్‌రాజు, జిల్లెల ప్రశాంత్, పోతుల ప్రవీణ్, మోదుంపల్లి స్వామి పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త

సాంస్కృతిక సారథి చైర్మన్
వెన్నెల గద్దర్‌కు ఘన సన్మానం
-శాలువా, నాగలి అందజేసి సత్కారం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ వెన్నెల గద్దర్‌ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆకుల స్వామి వివేక్ పటేల్‌ను పరామర్శించేందుకు డాక్టర్ వెన్నెల గద్దర్ ప్రత్యేకంగా ఆదివారం ఆయన నివాసానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వివేక్ పటేల్ వెన్నెల గద్దర్‌ను శాలువా, నాగలిని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆకుల స్వామి వివేక్ పటేల్ మాట్లాడుతూ ప్రజా గాయకుడు గద్దర్ కుటుంబంతో తనకు ఉన్న సుదీర్ఘమైన, సన్నిహిత అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. పాత జ్ఞాపకాలను పంచుకుంటూ వారి మధ్య ఉన్న ఆత్మీయతను ఈ సందర్భంగా నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జక్కుల రాజేశం పటేల్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఓదెల మల్లన్న సన్నిధిలో భక్తుల రద్దీ

ఓదెల,ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల రద్దీ ఎక్కువ ఉంది ఆదివారం జాతర దినం కావడంతో వివిధ రాష్ట్రాల నుండి అలాగే పలు జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారికి అభిషేకాలు పట్నాలు బోనాలు పుట్టు వెంట్రుకలు కోడెను కట్టుట తోపాటు ఇతర మొక్కులను చెల్లించుకొని ప్రత్యేక పూజలు చేసినారు ఓదెల శ్రీ మల్లికార్జున స్వామిని కోరుకోగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల మల్లికార్జున స్వామి ఆని భక్తుల నమ్మకం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ ఈవో బి సదయ్య ఆలయ జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి సిబ్బందితో తగు ఏర్పాట్లు చేశారు.

నగర్ల పోచమ్మకు ఎమ్మెల్యే ముటా గోపాల్ ప్రత్యేక పూజలు

జూలపల్లి,ప్రభాతవార్త:జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో ఆదివారం పెద్ద చెరువు దగ్గర ఉన్నటువంటి నగర్ల పోచమ్మ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముటాగోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ తొగరు శ్రీనివాస్, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యేను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి కొమురయ్య,గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్,ఉప సర్పంచ్ జెకె యాదవ్,పాఠకుల అనిల్,వార్డు సభ్యులు కల్లేపల్లి స్వామి,మాజీ సర్పంచ్ పెద్దపల్లి సత్యసాగర్,రాజేందర్,ఆనందం, సందీప్,శంకర్, రామ స్వామి,రవి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం మరొకరికి ప్రాణదానం

-ఎమ్మెల్యే జీఎస్సార్

భూపాలపల్లి, జూన్ 14, ప్రభాతవార్త

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం ఐటీ మాస్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తదానం అత్యున్నతమైన మానవతా సేవ అని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రమాద బాధితులు, శస్త్రచికిత్సలు చేయించుకునే రోగులు, గర్భిణీలు మరియు ఇతర రోగులకు రక్తం ఎంతో అవసరమవుతుందని పేర్కొన్నారు.



ప్రతి ఆరోగ్యవంతమైన వ్యక్తి స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం వల్ల దాత ఆరోగ్యానికి ఎలాంటి హాని ఉండదని,నిర్దిష్ట వ్యవధిలో రక్తదానం చేయడం ద్వారా సమాజానికి అమూల్యమైన సేవ చేసిన వారవుతారని తెలిపారు. యువత సామాజిక బాధ్యతతో రక్తదాన కార్యక్రమాల్లో మరుకుగా పాల్గొని మానవత్వాన్ని చాటాలని సూచించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీని ఏర్పాటు చేశామని ఆరు నెలల్లో పూర్తవుతుందని తెలిపారు. అనంతరం రక్తం దానం చేసిన దాతలకు సర్టిఫికెట్ల అందజేశారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులు వేముల శంకర్, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్,స్థానిక ప్రజాప్రతినిధులు, ఐటీ మాస్టర్ సభ్యులు, యువకులు, రక్తదాతలు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కార్మిక సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న జనక్ ప్రసాద్

ఐ ఎన్ టి యు సి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు శేషారత్నం

భూపాలపల్లి, జూన్ 14, ప్రభాతవార్త

సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలో కార్మిక పక్షపాతి తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల అమలు కమిటీ చైర్మన్, ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పనిచేస్తున్నారని ఆ సంఘం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు మద్దినేని శేషారత్నం అన్నారు. రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ గారి నిర్విరామ్య కృషి ఫలితంగా పెండింగ్ డిపెండెంట్ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయడం జరిగిందని, త్వరలో మెడికల్ బోర్డు పునరుద్ధరణ, మారుపేర్ల మార్పు కై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రితో ప్రకటన చేయించడంలో కీలకపాత్ర వహించిన డాక్టర్ బి జనక్ ప్రసాద్ ను ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుండి సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ ప్రధానంగా సింగరేణిలో మెడికల్ బోర్డు పునరుద్ధరణ, మారు పేర్ల మార్పు, కార్మికుల సొంతింటి కలను నిజం చేయడం, పెర్క్ల మీద ఇన్కమ్ టాక్స్ మాఫీ కొరకు, నూతన బావుల ఏర్పాటు, త్వరితగతిన విజిలెన్స్ కేసుల పరిష్కారం తదితర అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని, రాష్ట్ర



మంత్రులను ఇతర ప్రభుత్వ పెద్దలను మరియు సింగరేణి యాజమాన్యాన్ని ఇప్పటివరకు దాదాపు 15 సార్లు కలిసి వారికి వివరించిన కృషి ఫలితంగా డిపెండెంట్ ఉద్యోగుల వయసు 30 నుండి 40 సంవత్సరాలకు పెంచడం, ప్రమాదవశాస్తూ మరణిస్తే ఆ కుటుంబాలను ఆదుకోవడానికి కోటి 20 లక్షల రూపాయల జీవితబీమాను ఉచితంగా కల్పించడం, కాంట్రాక్టు కార్మికులకు కూడా 40 లక్షల రూపాయల బీమా సౌకర్యాన్ని కల్పించడం, భారతదేశ చరిత్రలో ఏ ప్రభుత్వ రంగ సంస్థలో లేని విధంగా కాంట్రాక్ట్ కార్మికులకు కూడా లాభాలలో వాటాను ఇప్పించడం, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నైని బ్లాక్ లో ఉత్పత్తి ప్రారంభించ లేకపోయినా విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అక్కడ ఉత్పత్తిని ప్రారంభింప చేయడంలో రాష్ట్ర ప్రభుత్వానికి తగు సూచనలు ఇవ్వడం, 126 మంది ఎక్స్ గ్రేషియా అభ్యర్థులకు క్లర్క్ ఉద్యోగాలను ఇప్పించడం, రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా 600 మంది డిపెండెంట్ అభ్యర్థులకు నియామక పత్రాలను ఇప్పించడం, వేలంపాటలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గారి ద్వారా సింగరేణి కార్మికుల నిరసన గలాన్ని వినిపించి సింగరేణి బొగ్గు బ్లాక్ లను సింగరేణికే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం, నూతన బావుల ఏర్పాటు ఆవశ్యకతను తెలియజేసి 9 నూతన బావుల ఏర్పాటులో కీలకపాత్ర వహించడం వంటి ఎన్నో కార్యక్రమాలను కార్మికుల ఉద్యోగ భద్రతకై, వారి సంక్షేమానికై జనక్ ప్రసాద్ కట్టుబడి చేస్తున్న విశిష్ట కృషి ఫలితం అని వివరించారు. మంచిర్యాల్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మాత్యులు భట్టి విక్రమార్క 335 మంది డిపెండెంట్ అభ్యర్థులకు నియామక పత్రాలను ఇస్తూ, సింగరేణి సంస్థలో మెడికల్ బోర్డును తిరిగి పునరుద్ధరించాలని అధికారులకు ఆదేశాలిస్తున్నట్లు తెలపడమే కాక మెడికల్ బోర్డు లో ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా బోర్డు నిర్వహణకు ఆదేశాలు ఇవ్వడంలో జనక్ ప్రసాద్ పాత్ర కృషి ఆనిర్వచనీయమైనదనీ కొనియాడారు. వారు పడ్డ శ్రమకు చేస్తున్న కృషికి సింగరేణి కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యుల పక్షాన, కాంట్రాక్ట్ కార్మికులు, వారి కుటుంబ సభ్యుల పక్షాన ఐఎన్టియుసి కేంద్ర కమిటీ నాయకులు జనక్ ప్రసాద్ ను స్వగృహంలో కలిసి ఘనంగా సన్మానించడమైనది. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి కేంద్ర కమిటీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

కేయూలో మెగా రక్తదాన శిబిరం విజయవంతం

- ఆర్డీవో వెంకన్న,

కేయూ పాలకమండలి సభ్యులు

డా.చిర్రరాజు గౌడ్

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 14 ప్రభాతవార్త :

లెజెండరీ కేయూ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బొనగాని యాదగిరిగౌడ్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఆదివారం కేయూ వాకర్స్ గ్రౌండ్‌లో రెడ్ క్రాస్ సొసైటీ, హన్మకొండ వారి సౌజన్యంతో మెగారక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పరకాల ఆర్డీవో వెంకన్న, కేయూ పాలకమండలి సభ్యులు అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.చిర్రరాజు గౌడ్ పాల్గొని మెగారక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం డాక్టర్ చిర్రరాజు మాట్లాడుతూ రక్తదానం చేద్దాం ఒక ప్రాణాన్ని కాపాడుదాం



నినాదంతో యువత ముందుకువచ్చి రక్తంఇవ్వాలని పిలుపునిచ్చారు. లెజెండరీ కేయూవాకర్స్ అసోసియేషన్ సభ్యులు 52మంది పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ బొనగాని యాదగిరిగౌడ్ మాట్లాడుతూ కుల,మతాలకు అతీతంగా రక్తదానం చేయడంవలన ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడవచ్చని, రాబోయే రోజుల్లో కూడా ప్రతిఒక్కరూ రక్తందానం చేసి, ప్రాణదాతలుగా సొసైటీలో ఆదర్శవంతులుగా నిలవాలని పిలుపిచ్చారు. కార్యక్రమంలో పర్వతగిరి సీఐ బూర రాజగోపాల్‌గౌడ్, అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అర్షం సదానందం, ఉపాధ్యక్షుడు తుపాకుల రవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పస్తంఅనిల్, నామసాని నాగరాజుయాదవ్, బండారి వేణు, ఏరుకొండ పవన్ గౌడ్, రమేష్, వెంకటేశ్వర్లు, అనురామ చౌదరి అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త

బాధిత కుటుంబాలకు భరోసానిచ్చిన చొప్పదండి ఎమ్మెల్యే సత్యం

మల్యాల/ ప్రభాతవార్త

దుబాయిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మల్యాల మండ్నల తక్కలపల్లి గ్రామానికి చెందిన తిరుపతి మృతి చెందగా, ముత్యంపేట గ్రామానికి చెందిన సయ్యద్ తీవ్ర గాయాలు దుబాయ్ లోని రషీద్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు, ఆదివారం ఎమ్మెల్యే సత్యం బాధ్యత కుటుంబాలను పరామర్శించడంతోపాటు 20 వేల రూపాయల చొప్పున తన వంతుగా ఆర్థిక సహాయం అందజేశారు, ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు అధైర్య పడవద్దని, తాము అండగా ఉంటామని, ప్రభుత్వం నుండి ఆదుకుంటామని కూడా ఈ సందర్భంగా వారికి భరోసా ఇచ్చారు, ఎమ్మెల్యే ఇంటికి రావడం తో ఆయా కుటుంబాలు రోధనలు మిన్నంటాయి, ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని ఓదార్చారు,ఆయన వెంకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కరీంనగర్ జిల్లా యువజన అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్, గుడి పేట, నూకపల్లి,ముత్యంపేట, సర్వాపూర్, సర్పంచులు ఇట్టిరెడ్డి అంజిరెడ్డి, మిలిటరీ శ్రీనివాస్, దారం ఆదిరెడ్డి, జంగిలి హనుమంతు, కందరి ముత్యం రెడ్డి, ప్రకాష్ రెడ్డి, సుల్తాన్ లచ్చన్న, రంగు తిరుపతి ,మనోహర్ రెడ్డి, మరాఠి లక్ష్మీ నారాయణ, పాల్గొన్నారు

రామడుగు లో హెల్త్ క్యాంప్ విజయవంతం

రామడుగు, ప్రభాతవార్త :



రామడుగు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో అఖిరా హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం ను ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో నిర్వహించారు. ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగిన ఈ వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులచే సాధారణ ఆరోగ్య పరీక్షలు, న్యూరో, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్,నరాల సమస్యలు,మొకాళ్ళ నొప్పులు తదితర వైద్య సేవలు ఉచితంగా అందించారు. దాదాపు 200 మందికి పైగా ప్రజలు ఉచితంగా వైద్య పరీక్షలు చేసుకోవడం జరిగింది .వారికి వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ సేవా కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన అకీరా హాస్పిటల్ యాజమాన్యానికి సర్పంచ్ మహమ్మద్ మొహీజ్ ,ఉప సర్పంచ్ పేందోట రాజు, పాలకవర్గం వార్డు సభ్యులు అందరికీ ప్రజలు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహమ్మద్ మొయిజ్ ఉప సర్పంచ్ పెందోట రాజు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, డాక్టర్ లు, అస్పత్రి సిబ్బంది, పాలకవర్గం వార్డు సభ్యులు, యువకులు,గ్రామస్తులు ,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రామడుగు, ప్రభాతవార్త :



మండలం లోని జెడ్పి హెచ్ ఎస్ గుండి లో 201112 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో పాత స్నేహితులను కలిసికొని చిన్న నాటి మధుర జ్ఞాపకాలను అనుభవాలను పంచుకున్నారు. వివిధ రంగాలలో స్థిరపడిన వారి వారి అనుభవాలను పంచుకున్నారు.అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన మాజి ప్రధానోపాధ్యాయులు స్వామి,కర్ర వెంకటరాం రెడ్డి ఫిజికల్ సైన్స్,చంద్రశేఖర్ బయాలజీ,జ్యోతి సోషల్ గురువులకు కృతజ్ఞతలు తెలియజేసి ఘనంగా వారిని సన్మానించారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

-చందుర్తి ఎస్ఐ రమేష్ -చందుర్తిలో స్పెషల్ డ్రైవ్

చందుర్తి / ప్రభాతవార్త:

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని చందుర్తి ఎస్సై జిల్లెల రమేష్ అన్నారు. చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని పెద్దమ్మ ఆలయ బస్టాండ్ వద్ద ఆదివారం సాయంత్రం పోలీసు సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు, వచ్చిపోయే వాహనాల డ్రైవర్లకు బ్రీత్ ఎనలైజర్‌తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాల నడిపితే చర్యలు



తప్పమన్నారు, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. వాహనదారులు విధిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేశారు,ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ, పద్మారావు కానిస్టేబుల్ కాదాసు రవి సిబ్బంది పాల్గొన్నారు.

గవర్నర్ చేతుల మీదుగా రాష్ట్ర అవార్డు అందుకున్న కావేటి రాజగోపాల్

రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ చేసిన సేవలకు గుర్తింపు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ చేసిన సేవలకు గుర్తింపుగా కావేటి రాజగోపాల్ గవర్నర్ చేతుల మీదుగా రాష్ట్ర అవార్డు అందుకున్నారు. గత 4, 5 సంవత్సరాలుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ, రక్తదాతలని ప్రోత్సహిస్తూ చేసినటువంటి సేవలకు గుర్తింపుగా ఆదివారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన రాష్ట్ర అవార్డును అందుకున్నారు. అలాగే అత్యధికసార్లు రక్తదానం చేసిన కడమంచి శివకు కూడా రాష్ట్ర అవార్డ్



లభించింది. ఈ అరుదైన గౌరవం దక్కడం పట్ల ప్రజలు, సామాజిక సేవా కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్పెషల్ సెక్రటరీ దాన కిషోర్, డిఐజి మహేష్ భగత్ , సీఈఓ, సెక్రటరీ రాములు, హన్మకొండ కలెక్టర్ చాహత్ బాజ్పై తదితరులు ఆయనను అభినందించారు.

గ్రామ పంచాయతీ వివాహ ధృవీకరణ పత్రాలను ఆన్‌లైన్ చేయాలి

సామాజిక ఉద్యమకారుడు కొంకటి లింగమూర్తి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో జారీ చేసే మ్యారేజ్ సర్టిఫికేట్లను (వివాహ ధృవీకరణ పత్రాలు) అధికారికంగా ఆన్‌లైన్ చేయాలని, తద్వారా ఆధార్ కార్డుల్లో పేర్లు మార్చుకోవడానికి వాటిని చెల్లేలా చూడాలని సామాజిక ఉద్యమకారుడు కొంకటి లింగమూర్తి రాష్ట్ర ఐటీ, సమాచార శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీలు ఇచ్చే సర్టిఫికేట్లు ఆన్‌లైన్ కాకపోవడం వల్ల, వాటిని ఆధార్ సెంటర్లలో అంగీకరించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్ సర్టిఫికేట్లు మాత్రమే అడుగుతుండటంతో గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.దూర ప్రాంతాల్లో ఉండే పేద ప్రజలు సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్‌కు వెళ్లాలంటే సాక్షులను తీసుకెళ్లడం, ప్రయాణ ఖర్చులు, రిజిస్ట్రేషన్ ఫీజులు, రోజువారీ కూలి నష్టపోవడం వల్ల దాదాపు ..6,300 వరకు ఖర్చవుతోందని లేఖలో వివరించారు. అదే గ్రామ పంచాయతీ సర్టిఫికేట్లను ఆన్‌లైన్ చేసి లింక్ చేస్తే కేవలం ..500 లతోనే పని పూర్తవుతుందని, దీనివల్ల లక్షలాది మంది పేదలకు సమయం, డబ్బు ఆదా అవుతాయని తెలిపారు.గ్రామ పంచాయతీ సర్టిఫికేట్ నమ్మి మోసపోయిన ఒక గర్భిణీ దీనగాథను కూడా ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. పెళ్లయిన 9 నెలలకే భర్త చనిపోగా, పుట్టిన బిడ్డకు తండ్రి ఇంటి పేరు రావడానికి ఆధార్ సెంటర్‌కు వెళ్తే... సబ్ రిజిస్ట్రార్ సర్టిఫికేట్ తేవాలని నిరాకరించారని పేర్కొన్నారు. చనిపోయిన భర్తను రిజిస్ట్రార్ ఆఫీస్‌కు ఎలా తీసుకురావాలని, చివరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా ఆధార్ లేనిదే పిల్లలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి 'ఇందిరమ్మ రాజ్యంలో' పేదల కష్టాలను గుర్తించి, గ్రామ పంచాయతీల మ్యారేజ్ సర్టిఫికేట్లను ఆన్‌లైన్ చేసేలా తగిన జీవో జారీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ లేఖ ప్రతులను రాష్ట్రంలోని కలెక్టర్లందరికీ కూడా పంపినట్లు ఆయన తెలిపారు.

ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

- బిజెపి, బిఆర్ఎస్‌లకు ప్రజలు తగిన రీతిలో ఇప్పటికే బుద్ధి చెప్పారు

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:



ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని, బిజెపి, బిఆర్ఎస్‌లకు ప్రజలు తగిన రీతిలో ఇప్పటికే బుద్ధి చెప్పారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలో పట్టణ ఇందిరమ్మ కమిటీ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. కెటిఆర్‌పై ఫైర్ అయ్యారు. సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పాటు పడుతుందన్నారు. ఫస్ట్ హాఫ్‌లో ప్రతిపక్షంగా బిఆర్ఎస్ ఫెయిల్ అయ్యిందన్నారు. కెటిఆర్ కావాలనే ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గత పదేళ్ల పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందని, ప్రజలు అందుకే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఏ ఎన్నిక జరిగిన కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, ఇల్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇందిరమ్మ ఇళ్లు అందజేయాలన్నారు. గత హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని మోసం చేశారని, బిజెపి, బిఆర్ఎస్ చేసే కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలన్నారు. ఈ సమావేశంలో పలువురు నాయకులున్నారు.

వేములవాడ వార్త

రాజీమార్గమే రాజమార్గం

-లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

-ఎస్సై ప్రశాంత్ రెడ్డి

ప్రభాత వార్త కోనరావుపేట



కోర్టు కేసుల పరిష్కారానికి రాజీమార్గమే ఉత్తమ మార్గమని, ప్రజలు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై ప్రశాంత్ రెడ్డి అన్నారు ఆదివారం పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ ఈనెల 20న లోకాదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని తమ వివాదాలను త్వరితగతిన పరిష్కరించుకోవాలని లోక్ అదాలత్ ద్వారా తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో పరస్పర అంగీకారంతో కేసులను పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని న్యాయపరమైన సమస్యలకు శాశ్వత పరిష్కారం పొందాలని ఆయన అన్నారు.

నకిలీ దేశ గురువు సంచారంతో అప్రమత్తమైన మండల ప్రజలు

చందుర్తి : ప్రభాతవార్త



నకిలీ దేశ గురు సంచారంతో చందుర్తి మండల ప్రజలు అప్రమత్తమయ్యారు. ప్రజల అమాయక త్వాన్ని వారి మూఢ నమ్మకాలను ఆసరాగా చేసుకుని అందినకాడికి దోచుకున్న నకిలీ దేశ గురువు మాయాజాలం చందుర్తి మండలం నర్సింగపూర్ గ్రామంలో వెలుగులోకి వచ్చింది. దేశ గురువు పేరుతో నకిలీ గుర్రం బాబా వేలాది రూపాయలు వసూలు చేసినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. అమాయక ప్రజలను భయ భ్రాంతులకు గురిచేసి డబ్బులు వసూలు చేశారన్నారు. మోసాన్ని గ్రహించిన గ్రామంలో యువకులు నకిలీ దేశ గురువును పట్టుకుని నిలదీశారు. ఈ ఘటనపై పోలీసులకు గ్రామస్తులు సమాచారం అందించారు. పోలీసుల రాకను గమనించి ముందే గ్రామంలో నుండి పారిపోయినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. నకిలీ దేశ గురువు సంచారంతో మండల ప్రజలు అప్రమత్తమయ్యారు, చందుర్తి మండలంలో దేశ గురువు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై రమేష్ అన్నారు.

నాంపల్లి గుట్ట ఆలయంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

వేములవాడ, ప్రభాతవార్త:వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం దత్తత దేవాలయం శ్రీ నాంల్లి గుట్ట లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈవో ఎల్.రమాదేవి ఆదేశాల మేరకు ఆలయ ప్రాంగణం, ప్రధాన దర్శన మార్గాలు, మెట్ల మార్గం, క్యూలైన్లు, మండపాలు, భక్తుల విశ్రాంతి ప్రాంతాలు, తాగునీటి కేంద్రాలు తదితర ప్రాంతాల్లో విస్తృతంగా శుభ్రత పనులు నిర్వహించారు. వేసవి సెలవులు ముగుస్తున్న నేపథ్యంలో భక్తుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. చెత్త సేకరణ, వ్యర్థాల తొలగింపు, మరుగుదొడ్ల నిర్వహణ, పరిసరాల శుభ్రత పనులు శానిటేషన్ సిబ్బంది ద్వారా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. నాంపల్లి గుట్ట ఆలయ పర్యవేక్షకులు జి.శ్రీనివాస్ వర్మ స్వయంగా దగ్గరుండి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తూ శానిటేషన్ సిబ్బందితో పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



మైదానాలుగా మారుతున్న అడవులు, గుట్టలు

-అటవీ శాఖ నిఘా కరువు - యంత్రాలతో త్రవ్వకాలు

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలంలోని బేగంపేట, ఆదివారంపేట, బుధవారంపేట వరకు విస్తరించి ఉన్న అడవులు, గుట్టలు క్రమంగా మైదానాలుగా మారుతున్నాయి. రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోకి వచ్చే గుట్టల్లో యంత్రాలతో త్రవ్వకాలు చేపట్టి మొర్రం తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అటవీ శాఖ పర్యవేక్షణ లేకపోవడంతో ఈ ప్రాంతంలో అక్రమ తవ్వకాలు పెరుగుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.హనుమంత్ బోటి గుట్ట నుంచి గుడి మెట్టు వరకు విస్తరించి ఉన్న గుట్టల్లో భారీగా త్రవ్వకాలు జరుగుతున్నాయని, దీనివల్ల గుట్టల ఆకృతి పూర్తిగా మారిపోతుందని స్థానికులు చెబుతున్నారు. ఒకప్పుడు చెట్లతో నిండిన ఈ ప్రాంతం ఇప్పుడు ఖాళీ మైదానాలుగా మారిపోతుండటం ఆందోళన కలిగిస్తోంది. అటవీ ప్రాంతంలో ఉన్న విలువైన టేక్ చెట్లు కూడా నాశనం అవుతున్నాయని వారు పేర్కొన్నారు.అటవీ శాఖ అధికారులు ఈ ప్రాంతంపై



సరైన నిఘా పెట్టకపోవడం వల్లే అక్రమంగా మొర్రం తరలింపు జరుగుతోందని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. రోజురోజుకూ గుట్టలు తవ్వి మట్టి, రాళ్లు తరలించడం వల్ల ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు స్పందించి అక్రమ తవ్వకాలను అరికట్టి అడవులను కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో జరుగుతున్న ఈ కార్యకలాపాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

చెరువుల అభివృద్ధి పనుల్లో నాణ్యతను పాటించాలి

-ఐ.టి శాఖ మంత్రి శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త:

మంథని పట్టణంలో జరుగుతున్న చెరువుల అభివృద్ధి పనుల్లో పూర్తిస్థాయిలో నాణ్యత పాటించాలని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం మంథని పట్టణంలోని రావుల చెరువు కట్ట అభివృద్ధి పనుల పురోగతి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, సత్వరం పనులు పూర్తిచేయాలని, స్థానిక ప్రజలు చెరువు అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల డ్రైనేజీ దారి మళ్లించాలని



వెంటనే పనులు ప్రారంభించాలని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ ను ఆదేశించారు. అయన వెంట కౌన్సిలర్లు మారుపాక నీహారిక, జంబోజు శ్రీమతి,ఎ.యం.సి చైర్మన్ కుడుదుల వెంకన్న, టిజి ఆర్ సి సలహాదారు శశిభూషణ్ కాచె, మండల కాంగ్రేస్ అధ్యక్షులు ఐలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి ఆదివారం సెలవా..

24 గంటల వైద్య సేవ ఎక్కడ!

అందుబాటులో లేని డాక్టర్లు!

ప్రభాతవార్త కోనరావుపేట:





కోనరావుపేట మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆదివారం వైద్యాధికారులు రావడంలేదు. ఫోన్ లోవైద్య సేవలు అందిస్తున్నారు. సిబ్బంది వంతుల వారిగా ఆదివారం వైద్య సేవలు అందిస్తున్నారు. కోనరావుపేట మండల కేంద్రంలోని ఆస్పత్రికి ఒక్క ఏఎన్ఎం సునంధ హాజరయ్యారు. నిమ్మపల్లికి చెందిన రాపెల్లి సాయికుమార్ కోతి కరిచిందని, మరిమడ్లకు చెందిన కడకుంట్ల లక్ష్మికి కుక్క కరిచిందని ఆస్పత్రికి రాగా వైద్యాధికారి అందుబాటులో లేకపోవడంతో ఏఎన్ఎం డాక్టర్ కు ఫోన్ చేసి ఆయన సూచనల మేరకు వైద్యం చేసింది. వీరితో పాటు 12 మంది వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు రాగా ఫోన్ ద్వారా డాక్టర్ ను సంప్రదించి వారికి మందులు అందజేశారు.ప్రతి ఆదివారం వైద్యులు అందుబాటులో ఉండడంలేదని గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు ఆరోపిస్తున్నారు రోజు ఆసుపత్రిలో ఉండాల్సిన సిబ్బంది సమయపాలన పాటించక పోవడంతో డాక్టర్ సిబ్బంది కోసం రోగులు వేచి చూస్తారు 24 గంటల సేవలు అందడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు ప్రభుత్వం 24 గంటల సేవలు అందించేలా చూడాలని కోరుతున్నారు

బీజేపీ మండల అధ్యక్షునిపై బీజేపీ నిజనిర్ధారణ బృందం విచారణ

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి బీజేపీ అధ్యక్షునిపై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ,పలు ఆరోపణల విషయమై నిజ నిర్ధారణ (త్రీమెన్) కమిటీ నియామకం.పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలంలో ఇటీవల భారతీయ జనతా పార్టీలో జరుగుతున్న పరిణామాలపై జూలపల్లి బీజేపీ మండల అధ్యక్షులు కొప్పుల మహేష్ పై ఎస్సీ,ఎస్టి కేసు నమోదు అయినందున, పార్టీ కార్యకర్తల నుండి పలు ఆరోపణలు,ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు సూచనతో జిల్లా అధ్యక్షులు కరే సంజీవరెడ్డి పార్టీ పరంగా ముగ్గురు సభ్యులతో (త్రీ మెన్) కూడిన నిజ నిర్ధారణ కమిటీ ని నియమించడం జరిగింది.ఈ కమిటీ లో కోమల్ల మహేష్ (జిల్లా ప్రధాన కార్యదర్శి),చిలుక భారతి (మహిళ మోర్చా నాయకురాలు),శ్రీనివాస్ రెడ్డి (మంథని ముత్తారం మండల అధ్యక్షులు) ఉంటారు.ఈ బృందం జూలపల్లిలో జరిగిన విషయాలపైక్షేత్ర స్థాయిలోకి సోమవారం వెళ్లి నిజానిజాలు తెలుసుకొని విచారించి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులకు నివేదిక అందజేస్తారని బిజెపి నాయకులు తెలియజేశారు.

కేయూలో మెగా రక్తదాన శిబిరం విజయవంతం

- ఆర్డీవో వెంకన్న, కేయూ పాలకమండలి సభ్యులు డా.చిర్రరాజు గౌడ్

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 14 ప్రభాతవార్త :

లెజెండరీ కేయూ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బొనగాని యాదగిరిగౌడ్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఆదివారం కేయూ వాకర్స్ గ్రౌండ్‌లో రెడ్ క్రాస్ సొసైటీ, హన్మకొండ వారి సౌజన్యంతో మెగారక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పరకాల ఆర్డీవో వెంకన్న, కేయూ పాలకమండలి సభ్యులు అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.చిర్రరాజు గౌడ్ పాల్గొని మెగారక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.

మంథని వార్త

కాంగ్రెస్ నాయకుల పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ తాజా మాజీ ఎంపిటిసి దొడ్డ గీతారాణి సోదరుడు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ బామ్మర్ది ఎల్మిల్ల సమ్మయ్య ఇటీవల హుజరాబాద్‌లో మరణించాడు. ఈ మేరకు ఆదివారం దశదిన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముత్తారం మాజీ ఎంపీపీ, మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ తాడిపల్లి రాజన్న, హుజురాబాద్ కాంగ్రెస్ నాయకులు పుల్లూరి శ్రీకాంత్ పాల్గొని సమ్మయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

గాయపడ్డ గీత కార్మికుడిని పరామర్శించిన సర్పంచ్

వైద్య ఖర్చులు నిమిత్తం ఆర్థిక సాయం అందజేత

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన తాటి సురేష్ అనే గీత కార్మికుడు తాటి చెట్టు పై నుండి అకస్మాత్తుగా కింద పడి గాయాలు కాగా బాధితుడుని చికిత్స నిమిత్తం కరీంనగర్ రేనే హాస్పిటల్ కు తరలించారు.ఈ విషయం తెలుసుకున్న కల్వచర్ల గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి హుటాహుటిన కరీంనగర్ లోని రేనే హాస్పిటల్‌కు చేరుకొని బాధితుడిని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా తాటి సురేష్ కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ, అత్యవసర వైద్య ఖర్చుల నిమిత్తం తమ వంతు సహాయంగా .6,000/రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

ఈదురుగాలుల బీభత్సంకూలిన ఇండ్లపై కప్పులు

-లేచిపోయిన రేకులు

మంథని రూరల్ ప్రభాతవార్త:మంథని పట్టణంలో ఆదివారం సాయంత్రం వీచిన ఈదురుగాలి బీభత్సాహానికి ఇళ్లపై కప్పులు హోటళ్ల పై రేకులు కులాయి. సాయంత్రం మంథనిలో ఒక్కసారిగా భారీగా వచ్చిన ఈదురు గాలులకు పట్టణంలోని హోటళ్ల పైకప్పులు గాలికి లేసి కింద పడ్డాయి. అంతేకాకుండా మండలంలోని ఎక్లస్పూర్ గ్రామంలో బూడిద శంకరమ్మ కు చెందిన ఇల్లు పై కప్పు గాలి బీభత్సవానికి పూర్తిగా కూలిపోయింది. తాము పేద కుటుంబానికి చెందిన వారమని తమను ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె వేడుకుంది



మజీద్ సెంటర్ వద్ద ఘనంగా కౌన్సిలర్ మంథని నర్సింగ్ జన్మదిన వేడుకలు

పెద్దపల్లి - ప్రభాతవార్త:



పెద్దపల్లి పట్టణంలోని మజీద్ సెంటర్ వద్ద 31 వ వార్డు కౌన్సిలర్ మంథని నర్సింగ్ జన్మదిన వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఆయన పుట్టినరోజును పురస్కరించుకొని 20 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి అనిల్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, అభిమానులు, వార్డు ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.మజీద్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో కౌన్సిలర్ మంథని నర్సింగ్ అభిమానులు, ముఖ్య నాయకుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బండి అనిల్ మాట్లాడుతూ.. మంథని నర్సింగ్ ఎల్లప్పుడూ ప్రజల అందుబాటులో ఉంటూ, వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్న ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం నర్సింగ్ ను స్థానిక యువకులు శాలువాలు పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వార్డు సభ్యులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

మాజీ మంత్రి రాజేశం గౌడ్ పరామర్శించిన మాజీ మంత్రి సుద్దాల దేవయ్య

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాజీ సీనియర్ మంత్రివర్యులు, మాజీ తెలంగాణ రాష్ట్ర తొలి ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గోడిశెల రాజేశం గౌడ్ కి ఇటీవల మోకాలి మార్పిడి శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో, హైదరాబాద్‌లోని వారి నివాసంలో మాజీ ఎమ్మెల్యే లింగయ్య మాజీ మంత్రివర్యులు సుద్దాల దేవయ్య, మాజీ ఎమ్మెల్యే నేరెళ్ల ఆంజనేయులు మరియు మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా వారు శ్రీ రాజేశం గౌడ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం రాజేశం గౌడ్ తో రాష్ట్ర రాజకీయాలు, సామాజిక అంశాలు మరియు ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ఆత్మీయంగా చర్చించారు.పరామర్శకు వచ్చిన నాయకులకు శ్రీ రాజేశం గౌడ్ కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి ఆప్యాయత, శుభాకాంక్షలు తనకు ఎంతో ధైర్యాన్ని, మనోబలాన్ని అందించాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు ఆత్మీయులు, అభిమానులు కూడా శ్రీ రాజేశం గౌడ్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఎమ్మెల్యేను కలిసిన జంగమ సమాజం నూతన కార్యవర్గం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా జంగమ సమాజం నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవగా నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ .ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా జంగమ సమాజం అధ్యక్షులు గుంటి మఠం నిరంజన్ గౌరవ అధ్యక్షులు కే భద్రయ్య గౌరవ సలహాదారులు అంగడి మఠం భువనేశ్వర్ అయ్యగారు కోశాధికారి ప్రమోద్ కుమార్ ప్రచార కార్యదర్శి మహేష్ కార్యవర్గం చరణ్ కుమార్ వీరా ప్రసాద్ మల్లికార్జున్ విజయ్ విక్రమ్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



వివాహ వేడుకల లో పాల్గొన్న ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని ఏఆర్ గార్డెన్స్‌లో శనివారం జరిగిన వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రెస్ మీడియా భారత్ సమాచార్ ఇంగ్లీష్ డైలీ స్టాఫ్ రిపోర్టర్ ఎం.డి. ఇక్రముద్దీన్ గారి అల్లుడు ఎం.డి. సమీర్ ఉద్దీన్ రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ నూతన దంపతులకు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల పట్టణంలో మోచి బజార్ లో



విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదానికి గురి కావడంతో కాలిపోయిన ఇంటిని పరిశీలించి,గంగాధర్ కుటుంబానికి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని, అధైర్య పడవద్దు అని,భరోసా ఇచ్చిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య వెంట కేడిసిసి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు,మాజీ మున్సిపల్ చైర్మన్ అడువల జ్యోతి లక్ష్మణ్,గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ లు బోలుసాని శ్రీనివాస్,కూతురు రాజేష్,కూతురు శేఖర్, మేరు సేవా సంఘం అధ్యక్షులు వినోద్,కార్యదర్శిగట్ల శ్రీనివాస్,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


ప్రతిభావంతులైన విద్యార్థులకు ఘన సన్మానం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ పట్టణ కేంద్రంలోని సిటీ సెంట్రల్ హాల్ లో హుజూరాబాద్ ముస్లిం వెల్ఫేర్ ఖిద్మత్ సొసైటీ ఆధ్వర్యంలో 2025-2026 విద్యాసంవత్సరానికి గాను వివిధ పోటీ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన 164 మందిని, ఇంటర్‌లో టాపర్లుగా నిలిచిన 68 మంది విద్యార్థులను సొసైటీ ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు. అలాగే జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక ఐఐటీ జేఈఈ, ఎంబీబీఎస్, నీట్, జేఈఈ బి.టెక్ లలో సీట్లు సాధించిన 11 మంది విద్యార్థులను శాలువాలు కప్పి, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మస్జిద్ అండ్ ఈద్గా మేనేజ్ మెంట్ కమిటీ అధ్యక్షులు ముజాహిద్ హుస్సేన్, ఖిద్మత్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు మహమ్మద్ గఫార్, ఫహీంలు మాట్లాడుతూ... విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ జాతీయ స్థాయిలో రాణించడం హుజూరాబాద్‌కు గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎంఈఒ శ్రీనివాస్, ప్రభుత్వ, మాస్క్ అండ్ ఈద్గా మేనేజ్ మెంట్ కమిటి అధ్యక్షులు ముజాహిద్ హుస్సేన్, కౌన్సిలర్ ఖాలీద్ హుస్సేన్, ఖిద్మత్ సొసైటి అధ్యక్షులు మహమ్మద్ గఫార్, కార్యదర్శి ఫహీం, సయ్యద్ అబ్దుల్ కరీం, సలీం, అహమద్, అజ్మతుల్లా ఖాన్, ట్రస్మా పట్టణ అధ్యక్షులు వి. వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు ఎం. ప్రసాద్, ఎం. నారాయణ రెడ్డి, ఖైరునిసా బేగం, హబీబ్, క్యాస ఉపేందర్, సత్య ప్రసాద్ పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపుల మండల అధ్యక్షునిగా మధుసూదన్ ఎన్నిక

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల ఫర్టిలైజర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి ఆదివారం జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ ఎరువుల వ్యాపారి మండల అధ్యక్షునిగా గజవెల్లి మధుసూదన్ ఎన్నికయ్యారు. కార్యదర్శిగా బండి కోటేశ్వర్, కోశాదికారిగా చిదురాల శ్రీనివాస్‌లు ఎన్నికాగా, మండల ఉపాధ్యక్షులుగా దోమకుంట్ల రవి, చిదురాల విజేందర్, పి రఘురావు, చిదురాల భాస్కర్, సహాయ కార్యదర్శులుగా నాతాడి బుచ్చిరెడ్డి, మాడూరి వీరేశలింగం, పైడిపెల్లి కుమార్, మాడ రాజ్‌కుమార్, సంఘం ముఖ్య సలహాదారులుగా చిదురాల కృష్ణమూర్తి, దొమకుంట్ల రమేష్, దోమకుంట్ల జగదీశ్వర్, నల్ల సత్యనారాయణ, అయిత సురేందర్, కార్యవర్గ సభ్యులుగా ఒల్లాల సతీష్, మాడూరి వెంకటేశ్వర్లు గౌడ్, ఒల్లా సంపత్‌కుమార్, యం శ్రీనివాస్‌రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



ధర్మపురి వార్త

గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో శ్రమదానం

ధర్మపురి,ప్రభాతవార్త:



పాఠశాలలో పునఃప్రారంభం అవుతున్న సందర్భంగా ధర్మపురి మండలం,కమలాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రమదానం నిర్వహిస్తూ, చెత్తను తొలగించారు. గ్రామ సర్పంచ్ కుమ్మరి తిరుపతి తో పాటు వార్డు సభ్యులు పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించి , పాఠశాల వరండాను నీటితో శుభ్రం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య లభిస్తుందని, ఇట్టి అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రమేష్, కరుణాకర్,జయలక్ష్మి, శంకరయ్య, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కలిసిన జంగమ సమాజం నూతన కార్యవర్గం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా జంగమ సమాజం నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవగా నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ .ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా జంగమ సమాజం అధ్యక్షులు గుంటి మఠం నిరంజన్ గౌరవ అధ్యక్షులు కే భద్రయ్య గౌరవ సలహాదారులు అంగడి మఠం భువనేశ్వర్ అయ్యగారు కోశాధికారి ప్రమోద్ కుమార్ ప్రచార కార్యదర్శి మహేష్ కార్యవర్గం చరణ్ కుమార్ వీరా ప్రసాద్ మల్లికార్జున్ విజయ్ విక్రమ్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీలో ఉద్యోగం సాధించిన యువకులకు సన్మానం

ధర్మపురి,ప్రభాతవార్త:

ధర్మపురి మండలం,నేరెళ్ల గ్రామానికి చెందిన ఇరువురు యువకులు ఆర్మీలో ఉద్యోగం సాధించడంతో గ్రామానికి చెందిన పలిగిరి సత్యం ఆధ్వర్యంలో ఆదివారం సదరు యువకులను ఘనంగా సన్మానించారు. గ్రామానికి చెందిన గుర్రం కార్తీక్, ఉప్పట్ల చరణ్ రాజ్ లు ఇటీవల ఆర్మీలో ఉద్యోగం సాధించారు. అలాగే ఎస్ఎస్సీ లో అత్యధిక మార్కులు సాధించి బాసరలోని ట్రిపుల్ ఐటి లో సీటు సాధించిన విద్యార్థిని ఈదునూరి రిషిక ను సైతం సన్మానించి, మరింత ఉన్నత స్థాయికి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువకులు పాల్గొన్నారు.



మెరుగైన భద్రతా సేవలు అందించేందుకు నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు

◗నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు స్థలాలు: ప్రభుత్వ విప్

◗సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులకు ఆదేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాలో నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు కోసం ప్రతిపాదించిన స్థలాలను ప్రభుత్వ విప్ శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆదివారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూతో కలిసి ఎలిగేడు మండలంలో ఏర్పాటు చేయనున్న నూతన పోలీస్ స్టేషన్‌కు ప్రతిపాదించిన స్థలాన్ని, పెద్దకల్వల లోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేయనున్న నూతన పోలీస్ స్టేషన్ స్థలాన్ని, పెద్దపల్లి లోని వ్యవసాయ మార్కెట్ లోని మహిళా పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేయనున్న నూతన పోలీస్ స్టేషన్ స్థలాన్ని, పెద్దపల్లి లోని బంధంపల్లి గ్రామంలో ఏర్పాటు చేయనున్న రూరల్ పోలీస్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన భద్రతా సేవలు అందించేందుకు నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు అవసరమని తెలిపారు. పోలీస్ స్టేషన్ల నిర్మాణానికి సంబంధించి అనువైన స్థలాల ఎంపికపై సమగ్ర నివేదికను సోమవారం సాయంత్రం లోపు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు ద్వారా ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువవుతాయని, శాంతిభద్రతల పరిరక్షణలో ఇది కీలకంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య, పోలీస్ అధికారులు,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల తొలగింపునకు కేంద్రం కుట్ర

పెద్దపల్లి జిల్లా బీఎల్ఏల శిక్షణ శిబిరంలో మంత్రి శ్రీధర్‌బాబు వ్యాఖ్యలు

గోదావరిఖని ,ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్న ప్రాంతాల్లో ఓట్లను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆరోపించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్న ఓట్లను లక్ష్యంగా చేసుకుంటున్నారని



విమర్శించారు.టీపీసీసీ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్‌టీపీసీ కాజీపల్లిలోని శ్రీమయి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన పెద్దపల్లి జిల్లా బూత్ లెవెల్ ఏజెంట్ల (బీఎల్ఏ) అవగాహన, శిక్షణ శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారిందని పేర్కొన్న మంత్రి, పేర్లలో చిన్నపాటి తప్పులు, వయస్సు లో స్వల్ప వ్యత్యాసాలు వంటి కారణాలను చూపుతూ ఓట్లను ‘ఫేక్’గా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అమలు చేసిన విధానాన్నే తెలంగాణలోనూ అమలు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ప్రతి ఓటును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రాజ్యసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణను ప్రస్తావిస్తూ, ఎన్నికల ప్రక్రియలో అధికార దుర్వినియోగం జరిగిందని శ్రీధర్‌బాబు ఆరోపించారు. కాంగ్రెస్‌కు దక్కాల్సిన స్థానాన్ని అక్రమంగా దూరం చేశారని విమర్శించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని మండిపడ్డారు. సింగరేణి కార్మికుల సంక్షేమం గురించి నిజంగా ఆలోచించే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని మంత్రి పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు కార్మికులపై కపట ప్రేమ చూపిస్తున్నారని విమర్శించారు. తాము ప్రజల కోసం ప్రేమతో, బాధ్యతతో పని చేసే వారమని, హింసాత్మక రాజకీయాలను నమ్మబోమని స్పష్టం చేశారు.

మరో పదేళ్లు కాంగ్రెస్‌దే అధికారం: రాజ్ ఠాకూర్

రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయే పదేళ్లపాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో డిపెండెంట్ ఉద్యోగాల కోసం భారీ మొత్తంలో డబ్బులు చెల్లించాల్సి వచ్చేదని ఆరోపించారు. కొత్త బొగ్గు గనుల అభివృద్ధిని అడ్డుకున్న ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందని విమర్శించారు.బీఎల్ఏలు నిర్వహించే ఓటు మ్యాపింగ్ ప్రక్రియపై పార్టీ శ్రేణులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఉద్యోగాలు, విద్య కారణంగా ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు అందరూ కృషి చేయాలి

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఓటు హక్కు అత్యంత విలువైనదని, దానిని కాపాడుకునేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో బీఎల్ఏల పాత్ర కీలకమని, ఓట్లు తొలగింపుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ప్రభుత్వ విప్ విజయరమణారావు, హార్టికల్చర్ వేణుగోపాల్‌రావు, దుద్దిళ్ల శ్రీనుబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, సర్పంచులు, బూత్ లెవెల్ ఏజెంట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో జ్యోతి ప్రజ్వలన చేసి రాష్ట్ర గీతాన్ని ఆలపించారు.

మెటుపల్లిలో నకిలీ సర్టిఫికెట్ల ముఠా అరెస్ట్

◗తహసిల్దార్ సంతకం ఫోర్జరీ

◗కంప్యూటర్,నకిలీ స్టాంపులు స్వాధీనం

◗నలుగురు నిందితుల అరెస్ట్ : సిఐ సురేష్ బాబు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



ప్రభుత్వ అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి, తహసీల్దార్ కార్యాలయ అధికారిక ముద్రలను నకిలీగా తయారు చేసి భూ రిజిస్ట్రేషన్లకు పాల్పడిన ముటా వ్యవహారం మెటుపల్లిలో వెలుగులోకి రాగ..వారి నుండి కంప్యూటర్,నకిలీ స్టాంపులు స్వాదినం చేసుకుని, నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు మెటుపల్లి సిఐ సురేష్ బాబు తెలిపారు. ఈవ్యవహారంలో పూర్తి వివరాలను పట్టణంలోని సిఐ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో సిఐ సురేష్ బాబు వివరాలు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే..పోలీసుల కథనం ప్రకారం..

ఫోర్జరీ సంతకంతో...

గత నెలలో మెట్పల్లి తహసీల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేయడంతో పాటు తహసీల్దార్ కార్యాలయ అధికారిక ముద్రలను నకిలీగా తయారు చేసి వాటి ఆధారంగా ఆరేపేట శివారులోని సర్వే నంబర్ 191లో గల 8 గుంటల భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయంచినట్లు గుర్తించి.. బాధితులు మెట్పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదు మేరకు జగిత్యాల జిల్లా ఎస్పీ ఆదేశాలపై, మెట్పల్లి డీఎస్పీ రాములు పర్యవేక్షణలో,సీఐ సురేష్ బాబు అధ్యర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి విచారణ చేపట్టారు.దర్యాప్తులో మొత్తం ఆరుగురు నిందితులను గుర్తించిన పోలీసులు వారిలో రాజుల దేవి సర్వయ్య,కలికోట వేణు,లోలాపు గణేష్, పాకాల రాకేష్ లను అరెస్ట్ చేసి,వీరిని శుక్రవారం మెట్పల్లి కోర్టులో మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు.

కుట్రపూరితంగా నకిలీ ధ్రువపత్రాల సృష్టి

పోలీసుల దర్యాప్తులో వెళ్ళడైన వివరాల ప్రకారం.. రాజుల దేవి సర్వయ్య, కలికోట వేణు,లోలపు గణేష్,బెజ్జారపు మధుసూదన్,పాకాల రాకేష్,అంగరి శంకర్ పరస్పరం అంగీకారంతో ఈ నేరానికి పాల్పడినట్లు విచారణ లో తేలింది. ఆరేపేట శివారులోని సర్వే నంబర్ 191/ఈ లో గల వివాదాస్పద భూమిని విక్రయించేందుకు వీరు ముందస్తు కుట్ర పన్ని,భూమికి ఆబాధి సర్టిఫికెట్ జారీ చేయడానికి తహసీల్దార్ కార్యాలయం నిరాకరించినప్పటికీ, డాక్యుమెంట్ రైటర్ పాకాల రాకేష్ తన కంప్యూటర్లో నకిలీ ఆబాధి సర్టిఫికెట్ తయారు చేసి,తహసీల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసినట్లు విచారణలో తేలింది. అలాగే అంగారి శంకర్ నకిలీ రబ్బరు స్టాంపులు తయారు చేసి నేరానికి సహకరించినట్లు పోలీసులు గుర్తించారు.

నకిలీ సర్టిఫికెట్‌తో భూమి రిజిస్ట్రేషన్

నకిలీగా రూపొందించిన ఆబాధి సర్టిఫికెట్ ఆధారంగా మెట్పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బెజ్జారపు మధుసూదన్ పేరిట భూమిని రిజిస్ట్రేషన్ చేయంచినట్లు పోలీసులు తెలిపారు.ఈవ్యవహారంలో రాజుల దేవి సర్వయ్య, కలికోట వేణు,లోలపు గణేష్, బెజ్జారపు మధుసూదన్ ఆర్థిక ప్రయోజనం పొందినట్లు దర్యాప్తులో వెళ్ళడయినట్లు, పోలీసులు తెలిపారు.ప్రభుత్వ అధికారుల సంతకం ఫోర్జరీ, లేదా అక్రమాలకు పాల్పడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని సిఐ సురేష్ బాబు,ఎస్ఐ కిరణ్ కుమార్ గౌడ్ లు హెచ్చరించారు.

గల్ఫ్ గుండెవేదనకు అండగా ఎమ్మెల్యే సత్యం

◗దుబాయ్ నుంచి మృతదేహాల తరలింపు ◗బాధిత కుటుంబాలకు తక్షణ సాయం

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నమిలికొండ గ్రామానికి చెందిన సయ్యద్ సలీమ్, మల్యాల మండలం తక్కలపల్లి గ్రామానికి చెందిన గొల్లపల్లి తిరుపతి గౌడ్‌లు దుబాయ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటనతో రెండు కుటుంబాలు తీవ్ర దుఃఖంలో మునిగిపోయాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గల్ఫ్ బాధిత కుటుంబాలకు అండగా నిలిచారు. స్వయంగా దుబాయ్‌కు వెళ్లి అక్కడి అధికారులతో సమన్వయం చేసుకుని మృతదేహాలను స్వదేశానికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రత్యేక అంబులెన్సుల ద్వారా వారి స్వగ్రామాలకు తరలించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. అంతేకాకుండా బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయంగా రూ.20 వేల చొప్పున అందజేసి దహన సంస్కారాల నిర్వహణకు సహకరించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. విదేశాల్లో ఉపాధి కోసం వెళ్లిన వారు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. అలాంటి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవడం తన బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొని బాధిత కుటుంబాలకు తమ సానుభూతిని తెలియజేశారు.



